# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

శుక్రవారం 8, సెప్టెంబర్ , 2023 16 పేజీలు


## ప్రజల క్షేమం .. ప్రభుత్వ ధ్యేయం



16లో.. కలెక్టర్ ఇలా త్రిపాఠి

### అటవీ శాఖలో

## బోనస్ భాగోతం!

- కాసులు కురిపిస్తున్న తునికాకు బోనస్
- అయోమయంలో పడిన తునికాకు కూలీలు
- ములుగు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లో అంతులేని డబ్బులు
- ఆకు సేకరించిన కూలీలకు డబ్బులు పడక ఆవేదన



2 లో..

మేడారం, ప్రభాతవార్త : లేనోళ్ల పొట్టకొట్టి .. ఉన్నోళ్ళకు పెట్టడం అనే సామెత చందంగా తునికాకు బోనస్ డబ్బులు వ్యవహారం మారిందంటున్నారు. అటవీశాలోనే అవినీతి బాగోతం జరిగిందని విమర్శలు వస్తున్నాయి. 2010 నుండి 2021 వరకు తునికాకు కూలీలకు బోనస్ డబ్బులు రాలేదు. ఎన్నో దఫాలుగా కూలీలంతా కలిసి రేంజర్ కార్యాలయాల ఎదుట ఆందోళన చేశారు. అయినా ఫలితం లేకుండా పోయిందని కూలీలు ఆరోపిస్తున్నారు.

## వైద్యం .. దయనీయం



2లో..

- వణికిస్తున్న డెంగ్యూ, వైరల్ ఫీవర్స్
- రోగుల పాలిట యమకింకరులుగా మారిన ఆర్ఎంపీలు
- జ్వరం ఏదైనా ఖరీదైన వైద్యం
- టెస్టుల పేరుతో నిలువు దోపిడీ
- ల్యాబ్ నిర్వహకులతో మిలాఖత్
- నీకు సంగం నాకు సగం
- అరకొర సదుపాయాలతో అల్లాడుతున్న రోగులు

### జిల్లాలో విచ్చలవిడిగా

## నల్లబెల్లం దందా

- ఇతర రాష్ట్రాల నుండి జిల్లాకు దిగుమతి
- జిల్లాలో జోరుగా కోడిపందాలు, పేకాట
- నిఘా వ్యవస్థలోపమే అంటున్న ప్రజలు..!



16వ పేజీలో...

మహబూబాబాద్, ప్రభాతవార్త : జిల్లాలో గత కొన్ని రోజుల నుండి విచ్చలవిడిగా నల్లబెల్లం దాందా సాగుతుంది. ఇతర రాష్ట్రాల నుండి నిత్యం మహబూబాబాద్ జిల్లాకు వందల క్వింటాళ్ల నల్లబెల్లం చేరుతుంది. ఇతర రాష్ట్రాల నుండి వచ్చి జిల్లాలో మామిడితోటలల్లో యదెచ్ఛగా కోడిపందాలు, పేకాట ఆడుతున్నారని, లక్షలల్లో డబ్బు చేతులు మారుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లాలో అధికార పార్టీకి చెందిన కొందరు ఈ దందాలు నడిపిస్తున్నారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.


- పరిహారం అందని రైతులకు న్యాయం చేయాలి
- జాతీయ రహదారిపై రైతుల రాస్తారోకో

### పంట నష్టం చెక్కుల పై కలెక్టర్

## విచారణ చేయించాలి

ఖానాపురం, ప్రభాతవార్త: వడగళ్ల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని,తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ధర్మరావు పేట కీర్త్యతండాలకు చెందిన రైతులు రాస్తారోకోకు గురువారం దిగారు.

16లో..



## జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం చేసుకోవాలి..

రాజీమార్గమే రాజ మార్గం...

ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రామచంద్ర రావు



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

సెప్టెంబర్ 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రామచంద్ర రావు అన్నారు.

16లో..

## మేడారానికి రైలు కూత..

- గత ఏడాదిలోనే కేంద్ర ప్రభుత్వ ఆలోచనలకు పదును పెట్టే దిశగా కసరత్తులు
- రాష్ట్రంలో పాగా వేయాలనే ముమ్మర పనులు
- మూడు ప్రదేశాల్లో స్టేజీలు ఏర్పాటు



8లో..

# అటవీ శాఖలో బోనస్ భాగోతం

ములుగు జిల్లాలోని పలు మండలాలు భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని పలు మండలాల్లో చాలా మందికి అకౌంట్‌లలో డబ్బులు పడుతున్నాయి. ఏ గ్రామంలో చూసినా తునికాకు బోనస్ డబ్బుల విషయమే చర్చనీయాంశంగా మారింది. అటవీ శాఖ అధికారుల చేతుల్లోనే అవినీతి బాగోతం చోటుచేసుకుందనే ఆరోపణలు వస్తున్నాయి. ములుగు జిల్లాలోని 9 మండలాలు ఉండగా ఇందుల్లో నాలుగు మండలాలు బోనస్ డబ్బులు పడడంతో ఆ ఇండ్లన్ని డబ్బులతో కళకళలాడుతున్నాయి. ప్రస్తుతం ఎలాంటి కూలీ పనులు లేని కరువు రోజుల్లో తునికాకు బోనస్ పడడం వ్యవసాయ పెట్టుబడులకు దోహదపడుతున్నాయంటున్నారు.

### ఆందోళనకు సిద్ధమవుతున్న కూలీలు

డబ్బులు రాని తునికాకు కూలీలు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. నార్లాపురం, వెంగళాపురం, గోనెపల్లి, మేడారం ఏరియాలలో సీపీయం నాయకులు ఆదివాసీ నాయకులు దుక్కి చిరంజీవి, దాసరి కృష్ణ, మరికొండరు కూలీలకు అవగాహన కల్పించారు. అటవీ శాఖాధికారులు వ్యవహరించే తీరుపై దుమ్మెత్తిపోశారు. తునికాకు బోనస్ రాని ఇండ్ల వాళ్ళంతా సమస్యను ఈ సంఘం నాయకులకు వివరించారు. తప్పకుండా అటవీ శాఖ అధికారుల ఆఫీసును ముట్టడించి డబ్బులు వచ్చే విదంగా న్యాయం చేస్తామని తెలిపారు. గ్రామాలన్ని కలిసి పసరా, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట రేంజ్ కార్యాలయాలను ముట్టడించాలని, అప్పుడే మీకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

### మా చేతుల్లో ఏమీ లేదు

తునికాకు బోనస్ విషయమై ఆందోళన చేసేందుకు కూలీలంతా సిద్దమవుతున్న విషయం తెలియడంతో కొందరు అధికారులు తునికాకు బోనస్ విషయమై తమ చేతుల్లో ఏమీ లేదని బీట్ అధికారులు, సెక్షన్ అదికారులు తెలుపుతున్నారు. మాపై అధికారుల వద్దనే బోనస్ డబ్బుల విషయం ఉందని, మీకేమైనా సమస్య ఉంటే పై ఉన్నతాధికారులను కలిసి ఈ విషయం తెలిపి చర్చించుకోవాలని తెలిపారు. అంతేకానీ డబ్బులు రాలేదని ఆవేదన చెందుతూ ఆందోళనకు సిద్ధమైతే ఫలితం ఏమీ ఉండదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందంటున్నారు.



## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

-ములుగు డిఎస్పి ఎన్.రవీందర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు వివాదం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ములుగు డిఎస్పి ఎన్.రవీందర్ హెచ్చరించారు. గురువారం మండలంలోని పసర పోలీస్ స్టేషన్‌ను డిఎస్పి రవీందర్ సందర్శించారు. ఈ సందర్భంలో పసర పరిధిలోని లొంగిపోయిన మాజీ మావోయిస్టులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్‌పి రవీందర్ మాట్లాడుతూ.. ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టులతో సంబంధాలు పెట్టుకోరాదు అని, మావోయిస్టులకు సంబంధించిన ఏమైనా సమాచారం ఉంటే తమకు అందివ్వాలని, అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వకూడదని, శాంతి భద్రతలను కాపాడటంలో తమ వంతు సహకారం అందివ్వాలని తెలియజేశారు. ఈ క్రమంలో వారి యొక్క సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం నుంచి పథకాలను అందించడంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. సమావేశం ముగిసిన అనంతరం పసర పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తూ నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులను గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసర సిఐ శంకర్, పసర ఎస్‌ఐ షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

# వైద్యం .. దయనీయం ..

(మొదటి పేజీ తరువాయి..)

**ములుగు,ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతంలో నివసించే ప్రజలకు నేటికి ప్రభుత్వం ఐవద్యం అందని ద్రాక్షలా మిగిలింది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. రోగం వచ్చిందని వైద్యశాలకు వెళ్తే అక్కడ వైద్యుడు అందుబాటులో ఉండరు. వైద్యుతు ఉన్న వ్యాధికి వైద్యుడుకు సంబంధం ఉండదు. దీంతో చేసేది ఏమి లేకపోవడంతో గ్రామీణ వైద్యులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు ప్రజా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రకటనలు ఇవ్వడమే తప్ప అవి ఏజెన్సీ ప్రజానీకానికి ఏ మాత్రం ఉపయోగపడటం లేదన్నది సుస్పష్టం. తెలంగాణ రాష్ట్రం వచ్చాక తమ బ్రతుకులు మారతాయని ఆశించిన పల్లె జనానికి నేటికి సరైన వైద్య సదుపాయం లేక అవస్థలు పడుతున్నారు.

### గ్రామీణ వైద్యులే దిక్కు

రోగం వచ్చిందని గ్రామీణ వైద్యుల దగ్గరకు వెళ్తే రోగం ఒక్కటైతే మందు బిల్ల మరోటి ఇస్తూ రోగుల పాలిట యమకింకరులుగా మారారు. కొందరు గ్రామీణ వైద్యులు తీరా వైద్యం వికటించి రోగి ప్రాణాలు మీదకు రావడంతో హుటాహుటిన ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లాల్సింది రోగులకు సూచనలు ఇస్తున్నారు. ఇదే మని అడిగితే రోగం ముదిరిన తరువాత తమ దగ్గరకు వస్తే మీమేం చేస్తామని అంటున్నారని కొందరు రోగులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వెళ్తే అక్కడ సరైన సమయంలో డాక్టర్స్ అందుబాటులో లేకపోవడంతో గ్రామీణ వైద్యులను ఆశ్రయిస్తే పరిస్థితి ఇలా తయారైందని రోగులు గగ్గోలు పెడుతున్నారు. రోజురోజుకు ఏజెన్సీ ప్రాంతంలో గ్రామీణ వైద్యులు ఆగడాలు శృతిమించుతున్న సంబంధిత వైద్యశాఖ వీరి పట్ల ఉదాశీనతంగా వ్యవహరించడం పట్ల లోపాయికార ఒప్పందాలు ఉన్నాయని విమర్శలు బహిరంగంగా వ్యక్తమవుతున్నాయి.

### జ్వరం ఏదైనా ఖరీదైన వైద్యం ..

రోగం వచ్చిందని గ్రామీణ వైద్యులను సంప్రదిస్తే తప్పని సరిగా టెస్టులు చేయించుకోవాలని ప్రస్తుతం డెంగ్యూ జ్వరాలు వైరల్ ఫీవర్స్ అధికంగా ఉన్నాయని డెంగీ టెస్ట తప్పనిసరిగా చేయించాలని సూచిస్తున్నారు. తీరా టెస్టులు చేయించాక వైరల్ ఫీవర్స్ అని కొందరు డెంగీ అని కొందరు వైద్య చికిత్సలు నిర్వహిస్తున్నారు. రెండు, మూడు రోజులు తమ దగ్గర ఉంచుకొని చికిత్సలు చేసినా ఫలితం లేకపోవడంతో ప్రైవేటు వైద్యుల దగ్గరకు వెళ్ళాల్సిందిగా సూచనలు చేస్తున్నారు. ఇదే మని అడిగితే రోగం ముదిరిన తరవాత తమ దగ్గరకు వస్తే ఎలా అని ఎదురుదడికి దిగుతున్నారు. చేసేది ఏమీ లేక ఇంట్లో ఉన్న గొడ్డుమీద సామాగ్రిని అమ్ముకుని పట్టణ ప్రాంతంలోని వైద్యశాలలకు పరుగులు పెడుతున్నారు. అయితే ఇక్కడ ఇంకో విషయం స్పష్టంగా చెప్పాలి, గ్రామీణ వైద్యులు కొందరు పట్టణ ప్రాంతంలోని ప్రైవేటు వైద్యులతో ముందస్తుగా చేసుకున్న ఒప్పందం మేరకు తమ దగ్గరకు వచ్చే రోగులకు వాళ్ళ దగ్గరకు పంపుతూ కమిషన్ ఆర్ఎంపీలుగా కూడా అవతారం ఎత్తుతున్నారు. ఇక్కడ రోగుల నుండి చికిత్సలు టెస్టులు రూపంలో వసూలు చేసిందే కాకుండా పట్టణ ప్రాంతంలోని వైద్యశాలల ద్వారా రోగుల నుండి పైసలు వసూలు చేస్తూ నయా వసూళ్ళ రాజాలు మారారు. గ్రామీణ వైద్యులు వీరి దందా కార్పొరేట్ హస్పిటల్‌కు ఏ మాత్రం తీసిపోని విధంగా తయారైంది.

### కాసులు కురిపిస్తున్న లాబ్ సెంటర్

ఏజెన్సీలో నిర్వహిస్తున్న ల్యాబ్ సెంటర్‌లు కాసులు కురిపిస్తున్నాయి. గ్రామీణ వైద్యులతో ముందుగానే చేసుకున్న ఒప్పందం ప్రకారం తలా పాపం తిలా పిరికెడు అన్న సమేతకు ఏ మాత్రం తీసిపోని విదంగా గ్రామీణ వైద్యులు ల్యాబ్ సెంటర్‌ల నిర్వాహకుల మధ్య ముందస్తు ఒప్పందాలు ఉన్నాయి. జ్వరం వచ్చిందని గ్రామీణ వైద్యుడిని సంప్రదిస్తే డెంగీ, మలేరియా, టైఫాయిడ్, సిబిపీ వంటి టెస్టులు రాస్తున్నారు. ఒక్కో టెస్టుకు ఒక్కో రేటు కేటాయించారు. ఉదాహరణకు డెంగీ టెస్ట రూ.1200 రోగి నుండి వసూలు చేస్తున్నారు. ఇందులో రూ.600 ల్యాబ్ నిర్వాహకుడికి, మరో రూ.600లు గ్రామీణ వైద్యుడు తీసుకుంటున్నారు. ఎటువంటి టెస్టులైనా సరే నీకు సగం .. నాకు సగం అన్న నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తున్నారు.

### మంచం పట్టిన పల్లెలు

గ్రామీణ ప్రాంత ప్రజలు మంచానికే పరిమితం అవుతున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో పాటు ఇటీవల వచ్చిన గోదావరి వరదల కారణంగా ఎక్కడ చూసిన ప్రజలు అనారోగ్యంతో పాలవుతున్నారు. ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షలా మారడంతో ఇదే అదునుగా భావించిన గ్రామీణ వైద్యశాల ఆగడాలకు అంతే లేకుండా పోతుంది. ఇంత జరుగుతున్న వైద్యశాఖ నిమ్మకునీరెత్తినట్లు ప్రదర్శవడంతో ప్రజలకు ప్రభుత్వం వైద్యం, నమ్మకం లేకుండా పోతుంది. ప్రతికల్లో వార్తలు వచ్చినప్పుడు హడావుడిగా అరకొర వైద్యశిభిరాలు ఏర్పాటు చేసి పేపర్లలో వార్తలు రాయించుకుని అట్టి క్లిప్పింగులను ఉన్నతాధికారులకు పంపించి మమా అనిపిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

## కన్నుల పండుగగా కృష్ణాష్టమి వేడుకలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండలంలోని శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం పసర రాంపూర్ బొడ్రాయి సమీపంలో యువకులు స్తంబం ఎక్కే కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వేళ ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని, గ్రామ పెద్దల సమోలో ఘనంగా నిర్వహించారు. మహిళలు తమ కుటుంబాలలో ఉన్న చిన్న పిల్లలకు చిన్ని కృష్ణుడు గోపికల వేషధారణతో అలంకరించారు. ముగింట వేసిన ముగ్గుల నుండి కృష్ణుని పాదాలు వేసి వేషధారణలో ఉన్న కృష్ణుడు గోపికలను నడిపించారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ఎక్కువ మంది మహిళలు తమ పిల్లలను కృష్ణుడు, గోపికల వేషధారణ వేయడంలో ముందడుగు వేశారు. ఎస్ఎస్‌వి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విజేతలకు మొదటి బహుమతిగా రూ.3016, బహుమతిగా రూ.2016, మూడవ బహుమతిగా రూ.1016 అందజేశారు. గజ్జి రంజిత్ రూ.2016, కోడి శేఖర్ రూ.1016 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు, వీరబోయిన సంపత్, జ్ఞానేందర్‌రెడ్డి, కోడి శివ, సప్పిడి సతీష్‌రెడ్డి, మద్దినేని బన్ను, యూత్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీకాశీగంగాభవాని అమ్మవారి జాతర

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::** దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నది తీరాన తరతరాలుగా వెలసి ఉన్న శ్రీకాశీగంగా భవాని అమ్మవారి జాతర మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం దేవాలయంలో అమ్మవారికి పాలతో అభిషేకములు, నూతన పట్టువస్త్రములతో అలంకరణ, కుంకుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు కాశీగంగా భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం విచిత్రవేషధారణలతో డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో అఖండ దీపంతో పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో అనేకమంది భక్తులు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారికి భక్తులు తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. సాయంత్రం గోదావరి నదిలో అమ్మవారికి తెప్పోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కరుకు నర్సింహారావు, గౌరవ అధ్యక్షులు మొసలి రాంబాబు, పలువురు గంగపుత్ర సంఘ సభ్యులు, దుమ్ముగూడెం గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ లోక్ ఆదాలత్‌లో 43 కేసులు పరిష్కారం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్07:** మణుగూరు ప్రధమ శ్రేణి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జాతీయలోక్ ఆదాలత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రీలోక్ ఆదాలత్‌లో 43 కేసులు పరిష్కారమయ్యాయి.ఇందులో మణుగూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 4 కేసులు, అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌కు చెందిన 7 కేసులు, ఏడూళ్ల బయ్యారంకు సంబంధించినవి 3 కేసులతో పాటు 29 డ్రంకన్‌అండ్‌డ్రైవ్, పెట్టీ కేసులు ఉన్నాయి. ఈ నెల 9న నిర్వహించే జాతీయలోక్ ఆదాలత్ నిర్వహిస్తున్నట్లు మేజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాసరావు, ఎసీహెచ్ సరస్వతి, సర్వేశ్వరరావు, కుర్మ విజయరావు, జాడి చొక్కయ్య,వాసవీ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం .. రమణీయం.. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సా గింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# ఆయిల్ ట్యాంకర్ బోల్తా

**-ట్రాఫిక్‌లో పెండ్లికొడుకు - ముహూర్తం దాటిపోతోందని ఆందోళన - కారు దిగివచ్చి త్వరగా క్లియర్ చేయాలని వేడుకున్న వరుడు - ఇల్లందలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్‌జామ్ - పెట్రోల్ ట్యాంక్ బోల్తాతో వాహనాలు నిలిపిన అధికారులు**



**రాయపర్తి(వర్ధన్నపేట), సెప్టెంబరు 7 ప్రభాతవార్త :**

ట్రాఫిక్ జామ్ కావడంతో పెండ్లి ముహూర్తం దాటిపోతోందని వరుడు కారునుంచి దిగి అధికారులను ట్రాఫిక్‌క్లియర్ చేయాలని వేడుకున్న ఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ఆయిల్ ట్యాంకర్ అదపుతప్పి బోల్తాపడిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం సహాయక చర్యలు చేపట్టిన అధికారులు మూడు భారీ క్రేన్లతో ఆయిల్ ట్యాంకర్ లారీని తీయడానికి ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రెండు వైపులా వాహనాలను నిలిపి లారీని తీస్తుండగా వరంగల్ నుంచి తొర్రూరుకు వెళ్లుతున్న పెండ్లికొడుకు కారు ట్రాఫిక్‌లో చిక్కుకపోయింది. ఉదయం పదిగంటలకు వివాహ ముహూర్తం ఉండడంతో పెండ్లికుమారుడు ముహూర్తం దాటిపోతుందని ట్రాఫిక్ క్లియర్ చేయాలని కారు దిగి రోడ్డుపై నడిచాడు. భారీ క్రేన్ల వద్దకు చేరుకుని అధికారులను త్వరగా వాహనాలను పంపించాలని పెండ్లి ముహూర్తం దాటిపోతుందని వేడుకున్నాడు. దీంతో అధికారులు పెట్రోల్ ట్యాంకర్ ఉండడంతో ఇబ్బంది ఏర్పడిందని కాస్త సమయం కావాలని సూచించారు. ట్రాఫిక్ క్లియర్ కావడంలేదని భావించిన పెండ్లి కుమారుడు కారును మళ్లీ వెనక్కి తిప్పుకొని వేరేమార్గం గుండా వెళ్లిపోయాడు. క్రేన్ల సహాయంతో అధికారులు ట్యాంకర్‌లోని ఆయిల్‌ను మరో వాహనంలోకి మార్చి పంపారు.

## నేరాలు-దారుణాలు

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న అంబులెన్స్

**- ఆరుగురికి స్వల్ప గాయాలు..**

**- సత్వరమే స్పందించిన ఎస్సై, పోలీస్ సిబ్బంది**






**భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 7:**

భూపాలపల్లి మల్లంపల్లి శివారు జాతీయ రహదారిపై బుధవారం రాత్రి ఆగిఉన్న లారీని అంబులెన్స్ ఢీకొంది. ఈ ఘటనలో గర్భిణీ స్త్రీతో పాటు ఐదుగురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన గర్భిణీ స్త్రీకి పురిటి నొప్పులు రావడంతో ప్రసవం నిమిత్తం వంద పడకల ఆసుపత్రికి తీసుకవస్తున్నారు. ఈ క్రమంలో మార్గం మధ్యలో రోడ్డు మీదనే లారీ ఆగి ఉండగా ఏలాంటి ఇండికేషన్‌లు లేదు. దీంతో చీకట్లు లారీ కానరాక అంబులెన్స్ లారీని వెనక భాగంలో ఢీకొంది. దీంతో అంబులెన్స్ డ్రైవర్‌తో పాటు గర్భిణీ స్త్రీకి, వారి బంధువులు ఐదుగురికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై సంధ్యారాణితో పాటు హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, కానిస్టేబుళ్లు మహేష్‌లు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు. దగ్గరుండి వైద్య చికిత్సలు కూడా అందించారు. అలాగే, అంబులెన్స్ డ్రైవర్ దామర శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు.

# గంజాయిని తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్

**కాజీపేట ఏసీపీ డెవిడ్ రాజ్**



**వరంగల్ క్రైం సెప్టెంబర్ 07 ప్రభాతవార్త:**

వరంగల్ కమీషనరేట్ హసన్‌పర్తి స్టేషన్ పరిదిలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న నిందుతులతో పాటు నాలుగు కార్లు ఒక ద్విచక్రవాహనం ఏడు మోబైల్స్ ఎండు గంజాయిని హసన్‌పర్తి పోలీసులు టాస్క్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్‌కు సంబందించి కాజీపేట ఎసిపి డెవిడ్ రాజ్ వివరాలు వెల్లడిస్తూ పోలీస్ స్టేషన్ పరిదిలో పెట్రోలింగ్‌లో బాగంగా ఎల్లాపూర్ గ్రామం శివారులో కొంతమంది అనుమానస్పద వ్యక్తులు కనిపించారు. పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా వెంటనే పోలీసులు అప్రమత్తమై పారిపోతున్న వారని పట్టుకోగా కొంతమంది అక్కడినుండి పారిపోయారు. ఈ క్రమంలో వారి వద్దనుండి 75ప్యాకెట్స్ 150ఖిలోలు 75లక్షల విలువ చేసే ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ రమేశ్, రాంబాబు, దేవెందర్, నిర్సింహారావు, వంశీలను వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాధ్ అభినందించారు.

# టిడిపి చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**కేసముద్రం రూరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ గతంలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రామచందర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని మహమూద్‌పట్నం లో మండలపార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రపార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశానుసారం నియోజకవర్గంలోని మండల కమిటీలను పూర్తిస్థాయిలో నిర్మించి గ్రామ కమిటీలు లేనిచోట కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సునితమంగిలాల్, గుగులోతు రాజు, కురిమిల్ల కుమార్, ఆయా గ్రామపార్టీల అధ్యక్షులు మల్లేష్, బత్తుల రాజు, లక్ష్మణ్, ముత్తయ్య, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కాటారం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

కాటారం మండలంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు గురువారం కన్నుల పండువల జరిగాయి. చిన్నారులు కృష్ణుడు, గోపిక, సత్యభామ వేషాధారణలతో ఆకట్టుకొని మంత్రముగ్ధులను చేశారు. ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణజన్మష్టామిని పురస్కరించుకొని భక్తి పారవశ్యంతో తులతూగారు. మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఉట్టికొట్టే కార్యక్రమాలల్లో చిన్న పెద్ద తేడాలేకుండా అందరూ ఆనందోత్సహాల నడుమ పాల్గొన్నారు. ఉట్టికొట్టే విజేతలుకు బహుమతులను ప్రధానం చేశారు.

# మండల యూత్ అధ్యక్షునిగా చింతకుట్ల సతీష్

**మహదేవపూర్(కాటారం), సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



మహదేవపూర్ మండల కేంద్రంలో గురువారం బహుజన ఐక్యత సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపెల్లి రాజు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో మహదేవపూర్ మండల బహుజన ఐక్యత సంఘం మండల యూత్ అధ్యక్షునిగా చింతకుట్ల సతీష్‌ని నియి మించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు సతీష్‌కు నియామకపత్రా న్ని అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. నియామకానికి సహకరించిన వారందరికి పేరుపేరున సతీష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


**JAYAMUKHI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES**

(Approved by PCI, New Delhi & Affiliated to JNTU-H), Narsampet, Warangal

ADMISSION NOTIFICATION FOR B-CATEGORY SEATS

| | | | | |
|---|---|---|---|---|
| B. Pharmacy | 18 | M.Pharmacy | Pharmaceutics | 4 |
| | | | Regulatory Affairs | 4 |

Eligible candidates may obtain application form from the college office or college and submit with all supporting documents on or before 11-09-2023.
Note: Admissions will be made as per the guidelines issued by Govt. of Telangana State from time to time.

Date: 08-09-2023 Sd/- Principal

Contact: 9849746969, 9908458606, 9949424160, 8801805443

**JAYAMUKHI COLLEGE OF PHARMACY**

(Approved by PCI, New Delhi & Affiliated to KU), Narsampet, Warangal
NAAC Accredited

ADMISSION NOTIFICATION FOR B-CATEGORY SEATS

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| B. Pharmacy | 18 | Pharm.D | 7 | M.Pharmacy | Pharmaceutics | 4 |
| | | | | | Pharmacology | 4 |

Eligible candidates may obtain application form from the college office or college and submit with all supporting documents on or before 11-09-2023.
Note: Admissions will be made as per the guidelines issued by Govt. of Telangana State from time to time.


Date: 08-09-2023 Sd/- Principal

Contact: 9849746969, 9908458606, 9949424160, 8801805443

# ముద్దారంలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**-పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర**

**గణపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



గణపురం మండలకేంద్రంలోని బుద్ధారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పోలసాని లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈమేరకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. సందర్భంగా మాట్లాడుతూ..సిఎం కేసిఆర్ నాయకత్వంలో అందరూ కలసి కట్టుగా రావాలని, సంక్షేమ పథకాలను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి యువకులు అండగా నిలవాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో చెలమల్ల నరేష్, దాసరి నితీష్, దాసరి చేరాలు, చెలమల్ల ప్రవీణ్, బూర భాస్కర్, బోడ రవి కిరణ్, గడ్డం వెంకట్, గడ్డం శంకర్, చంటి, ఎండి రహీం, ఎండి చాంద్ పాష, చెలమల్ల రాములు, రౌతు తిరుపతి, బూర రాహూత్, గరిగే శివ, జానపట్ల భాస్కర్, రౌతు ఖాసీం, పునరంగ రాకేష్, సమ్మారావు, మేడిపల్లి రమేష్, రాజులతో పాటు 50మంది పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అంబటిపల్లి సంపత్‌రావు, కొండాపూర్ ఎంపిటీసీ మంద అశోక్‌రెడ్డి, నాయకులు బిక్కినేని వేణుగోపాల్ రావు, దివి వంశీ నాయకుడు, దాయిద రంజిత్, కట్ల పవన్, సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రామకృష్ణ కుటుంబానికి అండగా ఉంటాం..

**-మాజీ ఎంపి, ప్రొఫెసర్ సీతారామ్ నాయక్**

**గణపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



జర్నలిస్టు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని మాజీ పార్లమెంటు సభ్యులు ప్రొఫెసర్ సీతారాం నాయక్ అన్నారు. ఇటీవల మృతి చెందిన రామకృష్ణ కుటుంబ సభ్యులను ఆయన గురువారం పరామర్శించారు. రామకృష్ణ మృతికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రామకృష్ణ కుటుంబానికి తమవంతు సహాయ సాకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈపరామర్శలో ఆయనవెంట గణపురం సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, వెనిశెట్టి పంచాక్షరయ్య, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కసిరెడ్డి వెంకటరమణా రెడ్డి, రేగూరి లక్ష్మారెడ్డి, బోయిని సాంభయ్య, తంగళ్లపెల్లి బ్రహ్మాచారి, దూడపాక శ్రీను తదితరులు ఉన్నారు.

# హక్కుల సాధన కోసం యాదవులు ఉద్యమించాలి

**చిట్యాల, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



హక్కుల సాధన కోసం యాదవులంతా ఐక్యంగా ఉద్యమించాలని యాదవ సంఘం భూపాలపల్లి డివిజన్ అధ్యక్షుడు చిలుకల రాజ కొమురయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు శ్రీలక్ష్మీ నరసింహ స్వామి యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యాదవ సంఘం జండాను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా చిలుకల రాజ కొమురయ్య మాట్లాడుతూ..బీసీ బంధులో యాదవులను చేర్చి వారికి రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యాదవ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు ముష్కే బాలకొమురయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చిట్టి మచ్చాలు, డైరెక్టర్లు ముష్క మొండయ్య, గౌడ యాదగిరి, చిలుకల ఐలుకొమురు, జెట్టి మొండయ్య, జెట్టి కుమార్, చిలుకల సదానందం, వీరవేణ రాజ కొమురయ్య, జెట్టి మొగిలి, చిలుకల రాకేష్, చిన్న కుమార్, నరేష్, గణేష్, యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కృష్ణాష్టమి వేడుకలు

**-హాజరైన జడ్పీటీసీ గొర్రె సాగర్**

**చిట్యాల, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని నైన్‌పాక గ్రామంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు చూపరులను ఆకట్టుకున్నాయి. కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జడ్పీటీసీ గొర్రె సాగర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేడుకల సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, కుర్మిణీ, సత్యభామ గోపికల వేషాధారణలతో కనిపించడం ఆకట్టుకుంది. ఈసందర్భంగా కృష్ణావతారం, కృష్ణుడి యొక్క విశిష్టతలను జడ్పీటీసీ సాగర్ వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ తొట్ల లక్ష్మి-ఐలయ్య, ఎంపిటీసీ కట్టెకోళ్ల రమేష్, యాదవ సంఘం నాయకులు, పూజారి ప్రభాకర చారి, గ్రామస్థులు, చిన్నారులు పాల్గొన్నారు.



## ఎల్ఐసి డిజిటల్ చెల్లింపుపై అవగాహన



**గణపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్ కొత్త పాలసీ ధనవృద్ధి డిజిటల్ చెల్లింపు విధానంపై మండలంలోని ఖాతాదారులకు ఎల్ఐసి ఏజెంట్ అంకం బాలకృష్ణ, బ్రాంచ్ మేనేజర్ సారయ్య ఆధ్వర్యంలో మొబైల్ వాన్ ఆక్టివిటీ ద్వారా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..లైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసి పొందిన వారు ఇకపై డిజిటల్ చెల్లింపు విధానాలను వినియోగించుకోవాలని, ఆదేవిధంగా కొత్త పాలసీల ధనవృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏడిఓ సురేష్, స్థానిక రాజ్ పురోహిత్ గణేష్, మహేశ్వర ఫ్యాషన్స్ మహేష్, కరెంట్ ప్రభాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలి

**-కాటారం సర్పంచ్ తోట రాధమ్మ**

**-యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు**



**కాటారం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని కాటారం సర్పంచ్ తోట రాధమ్మ అన్నారు. గురువారం శ్రీకృష్ణ జన్మష్టామిని పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం ఉట్టికొట్టిన వారికి బహుమతిగా కాటారం సర్పంచ్ తోట రాధమ్మ రూ.4,016 /-,పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు రూ.6,016/- సర్పంచ్ తోట రాధమ్మ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేసినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపిటీసీ తోట జనార్ధన్ తెలిపారు. ఈమేరకు యాదవ సంఘం నాయకులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు ఎస్.బాపు యాదవ్, తిరుపతి, శంకర్, శ్రీశైలం, చంద్రశేఖర్, బాపు, సంతోష్, వెంకటస్వామి, ఎం.అంకుల్, కె.సత్యం, తొట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శకాలనీలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కాటారం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కృష్ణాష్టమిని పురస్కరించుకొని ఉట్టికొట్టే కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వమించారు. ముందుగా శ్రీకృష్ణ చిత్రపటానికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం కాలనీవాసులంతా వేడుకల్లో పాల్గొన్నారు. సాంప్రదాయా రీతిలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించగా వరుణ్ ఉట్టికొట్టి బహుమతులు గెలుచుకున్నారు. ఆకలనీ అధ్యక్షులు కుమార్, ఉపాధ్యక్షులు గట్టయ్య, కాలనీవాసులంతా విజేతను అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, కాలనీ కమిటీ సభ్యులు మల్లారెడ్డి, లచ్చిరెడ్డి, బాపురెడ్డి, సతీష్, వేణు, రమేష్, వెంకటరాజం, రజాక్, శ్రీనివాస్, తిరుపతి, శేఖర్, మనోహర్, శ్రీనివాస్ రెడ్డి, గణపతి, లింగారెడ్డి, నవీన్, మధు, అశోక్, వినయ్, రాజు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి కుటుంబానికి కాంగ్రెస్ పరామర్శ

**-ఆర్థిక సహాయం అందజేసిన జడ్పీటీసీ శారధ-దుర్గయ్య**

**మహాముత్తారం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



మండలంలోని జీలపల్లి గ్రామానికి చెందిన చీడెం వెంకటయ్య మృతి చెందగా వారి కుటుంబాన్ని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు గురువారం మహాముత్తారం జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య పరామర్శించి రూ.1,000/-ఆర్థిక సహాయం అందజేశారు. ఈపరామర్శలో మాజీ జడ్పీటీసీ మడిపెల్లి సమ్మయ్య, ఎస్టీసెల్ అధ్యక్షుడు అనుప వెంకటయ్య, వార్డు సభ్యురాలు చీడెం వనిత, మాజీ ఉపసర్పంచ్ బుచ్చయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, అంబాల మల్లేష్ తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న కేయూ రిలే నిరాహారదీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 7 ప్రభాతవార్త :

యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ అసోసియేట్ ప్రొ. డాక్టర్ బొంద్యాలు డిమాండ్‌చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్ డిమాండ్ చేశారు. బుధవారం కేయూలోని పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్‌జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీధర్‌కుమార్ లోథ్ మాట్లాడుతూ గత 129రోజులనుంచి వివిధ రకాలుగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నాకానీ ప్రభుత్వం దిగరాకపోవడం మూలంగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో ఈ టెంట్ వేసి నిరసన తెలియచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని,



ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి యూని వర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపు నిచ్చారు. యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ దామెర భిక్షపతి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పిందని ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈరోజు దీక్షలో డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ రఘువర్ధన్‌రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ కుర్మోగా కార్యక్రమంలో డాక్టర్ చిర్రా రాజు, డా.ఏటీబీటీప్రసాద్, ఆర్డిప్రసాద్, జరుపుల చందులాల్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ గద్దం కృష్ణ, రాజన్‌బాబు, డా.వీణ, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ వీణ, డా.మధు, తూర్పాటి వెంకట్, మంజుల, సత్యజులు, వాణిశ్రీ, డా.కల్పన, డా.విజయ్‌కుమార్, రాజేష్‌రెడ్డి, దయాకర్, డాక్టర్ శ్రీదేవి, సరిత, కల్ప. భాస్కర్, చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ద్రోహి కేయూ వీసీని బర్తరఫ్ చేయాలి

- పోలీసుల దౌర్జనం నిరసిస్తూ కేయూవిద్యార్థి సంఘాల జాక్ నిరసనదీక్ష

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 7 ప్రభాతవార్త :





పీహెచ్‌డీ ఫలితాల్లోజరిగిన అవినీతిని ప్రశ్నించిన పదిమంది విద్యార్థులను అక్రమ అరెస్టు చేయించి పోలీసుల చేత విచక్షణ రహితంగా భౌతిక దాడి చేయించి కేయూ వీసీ తాటికొండ రమేష్‌ను బర్తరఫ్ చేయాలని, అదేవిధంగా పోలీసుల దౌర్జన్యం నిరసిస్తూ కేయూ విద్యార్థి సంఘాల జాక్ గురువారం నిరసన దీక్ష చేపట్టింది. ఈసందర్భంగా ఈనెల 12న ఉమ్మడి వరంగల్ జిల్లా బంద్‌కు పిలుపునిచ్చారు. బంద్‌లో వివిధ రాజకీయ, ప్రజాసంఘాలు విద్యార్థి సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కేయూలో పీహెచ్‌డీ కేటగిరి-2లో జరిగిన అక్రమ అడ్మిషన్లపై విచారణ జరిపించాలని, పీహెచ్‌డీ అక్రమాలపై ప్రశ్నించి విద్యార్థులపై పోలీసుల చేత దాడిచేయించిన వీసీని గవర్నర్ బర్తరఫ్ చేయాలని, విద్యార్థులపై విచక్షణ రహితంగా భౌతికదాడులకు పాల్పడిన టాస్క్‌ఫోర్స్ పోలీసులను సస్పెండ్ చేయాలని, కేయూల నియమించబడిన ఆంధ్ర రిజిస్ట్రార్‌ను తక్షణమే తొలగించాలని, న్యాక్ అక్రిడేషన్ పేరిట అభివృద్ధి పేరుతో కేయూలో జరిగిన వీసీ అవినీతి, అక్రమాలపై సిట్టింగ్‌జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. దీక్ష కార్యక్రమాన్ని ప్రొ.కూరపాటి వెంకటనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు రావుపద్మ, చాడ శ్రీనివాస్‌రెడ్డి, బీఎస్‌పీ జిల్లా అధ్యక్షులు మంద శ్యాం, రీజినల్ కోఆర్డినేటర్ కన్నంసునీల్, ధర్మ సమాజ్‌పార్టీనాయకులు సుమన్, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నేతలు ఇట్టబోయిన తిరుపతియాదవ్, ఇడంపాక విజయ్‌కన్నా, మంద వీరస్వామి, మేడ రంజిత్‌కుమార్, గుగులోతు రాజునాయక్, మొగిలి వెంకట్రెడ్డి,తీగల ప్రేమ్‌సుందర్, తాళ్లపల్లి నరేష్, భాషబోయిన సంతోష్, బి.నరసింహారావు, బొట్ల మనోహర్, వేణురాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కేసముద్రం రూరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని కల్వల గ్రామంలో నవజ్యోతి పబ్లిక్ స్కూల్లో శ్రీకృష్ణ జయంతి సందర్భంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ,గోపికల వేషాధారణలో అలరించారు. అనంతరం ఉట్టికొట్టె వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెరుమాండ్ల ఎల్లాగౌడ్, ప్రధానోపాధ్యాయులు రేణుక, ఉపాధ్యాయులు సరిత తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంతో యువకుడు మృతి

కన్నాయిగూడెం ప్రభాతవార్త:



మండలంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన సునార్కని ఆనందరావు(32) అనే యువకుడు డెంగ్యూ జ్వరంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఆనందరావుకు గత నాలుగు రోజుల నుండి జ్వరం వస్తుందని ఏటూరునాగారం ప్రైవేటు హాస్పటల్‌లో నాలుగు రోజుల చికిత్స చేసిన తర్వాత రక్త కణాలు తగ్గిపోవడంతో హనుమకొండలోని ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లారు. అప్పటికే పూర్తిస్థాయిలో రక్తకణాలు పడిపోవడంతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆనందరావుకి ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. నలుగురు పిల్లలు కూడా ఎనిమిది సంవత్సరాల లోపు చిన్నపిల్లలు కావడం కుటుంబానికి భారంగా మారనుంది.

## దశ దిన కర్మలకు హాజరైన పల్లా బుచ్చయ్య

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:



ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామంలో ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్ తండ్రి దశదిన కర్మలు పాల్గొన్న రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడ దాసు సునీల్‌కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కునూర్ మహేష్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు కాజా పాషా, మాజీ జడ్పీటీసీ వాలియబి సలీమ్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ, మాజీ సర్పంచ్ ఎగ్గడి కోటయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇట్టెం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ, పీజీ ప్రవేశానికి ఈనెల 30వరకు పొడిగింపు

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 7 ప్రభాతవార్త :

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023-24విద్యాసంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు చివరితేది ఈనెల 30వరకు పొడిగించినట్లు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హన్మకొండ, వరంగల్ రీజినల్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హన్మకొండలో మాత్రమే వివిధ పీజీ కోర్సులు, ఆర్ట్స్ సైన్స్ సబ్జెక్టులు, వివిధ సర్టిఫికెట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే పీజీద్వితీయ, డిగ్రీ ద్వితీయ తృతీయ సంవత్సరం విద్యార్థులు కోర్సు ఫీజు కూడా ఈనెల 30లోగా చెల్లించుకోవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు 7382929621 ఫోన్‌నంబర్‌ను సంప్రదించాలని తెలియచేశారు.


## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



గూడూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన పాఠశాల పార్ట్‌టైం స్వీపర్ బాషికాల రాములు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను యూత్‌కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి రూ.8వేలు ఆర్థిక సాయ మందించారు. ఈకార్యక్రమంలో గూడూరు ఎంపిటిసి కత్తి స్వామి, మాజీ ఉపసర్పంచ్ సమ్మెట శ్రీను, బత్తుల రామన్న, బొల్లి సారయ్య, బాలునాయక్, కారింగుల శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహేందర్‌గౌడ్



కేసముద్రం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

కేసముద్రం మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొల్లపెల్లి మహేందర్‌గౌడ్‌ను నియమించారు. ఈమేరకు మహబూబాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, డాక్టర్ మురళీనాయక్‌లు గురువారం సదరు నియామకపత్రాన్ని మహేందర్‌గౌడ్‌కు అందజేసారు. ఈ సందర్భంగా మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు శివసేనారెడ్డి, కంకర అయ్యప్పరెడ్డిల ఆదేశాల మేరకు నియోజకవర్గ అధ్యక్షుడు గంధసిరి శ్రావణ్ ఆధ్వర్యంలో తనకు నియామకపత్రం అందజేసారన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ మండల, జిల్లా, రాష్ట్ర నాయకులకు మహేందర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా వ్యతిరేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు నశించాలి : సీపీఎం



**నర్సంపేట సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. గురువారం నర్సంపేట సిపిఎం మండల కమిటి, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ పేద మధ్యతరగతి ప్రజల పైన మోయలేని భారాలు మోపుతుందని అన్నారు. వెంటనే ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రవేటికరణ పేరుతో ప్రభుత్వ సంస్థలన్నింటినీ ప్రైవేటు బడా కార్పోరేట్ల గుత్తాధిపతులకు ధారాదత్వం చేస్తూ ప్రజల మీద విపరీతమైన భారాలు మోపుతుంద న్నారు. ఒక్కొక్కటిగా ప్రైవేటి పరం చేస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు విద్యా, వైద్యాన్ని దూరం చేస్తున్నారని అన్నారు. జిఎస్టీ పేరుతో ప్రభుత్వ ఖాజాన నింపుకుంటూ ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవాలని ఈ ప్రజా వ్యతిరేక విధానాలు వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం రైతులను మేధావులను ప్రజాతంత్ర వాదులను ఏకం చేసి పోరాటాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కోరబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, నాయకులు మల హాలరావు, గడ్డమీద బాలకృష్ణ, కత్తి కట్టయ్య, కటుకూరి శ్రీనివాస్‌రెడ్డి, బుర్రి ఆంజనేయులు, కమతం వెంకటేశ్వర్లు, సూరయ్య, చంద్రమౌళి, బషికె మొగిలి, ఎండి ఫరీదా, వజ్జంతి విజయ, జగన్నాధం కార్తీక్, కలకోటి అనిల్, బిట్ర స్వప్న, తాళ్లపెల్లి ప్రవళిక, ఉదయగిరి నాగమణి, బి లక్ష్మి, గణిపాక ఇంద్ర, విలియంకేరి, మొలుగురి రాజు, ఐటిపాముల వెంకన్న, ఎడ్ల శివకుమార్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం చెక్కుల పంపిణీలో అర్హులైన రైతులకు అన్యాయం



**నల్లబెల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

రైతులకు పంట నష్టపరిహారం చెక్కుల పంపణీలో అర్హులైన రైతులకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గత రబీ పంట కాలంలో మండలంలో కురిసిన అతి భారీ వర్షాల వల్ల రైతులకు పంట నష్టం జరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని మాయమాటలు చెప్పి రైతు పండించిన పంట వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పరిహారం అందించే విషయంలో అర్హులైన రైతులను వదిలి బీఆర్ఎస్ పార్టీకి సంబ్బందించిన నాయకులకు రైతులకు పరిహారం అందించడం శోచనీయమన్నారు. వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు పంట నష్టం పై సర్వే చేసి ప్రభుత్వానికి నివేధిక అందించినప్పటికి తీవ్రంగా పంట నష్ట పోయిన రైతులకు, రైతు సమన్వయ సమితీలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. నష్ట పరిహారం అందించకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులకు రైతుల సమన్వయ సమితి సభ్యులకు వారి కుటుంబ సభ్యులకు మాత్రమే చెక్కుల పంపిణీ లీస్టులు పేర్లు వచ్చాయని, వారికే పరిహారం అందించడం బాధాకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సాగు భూమి లేకున్న నష్ట పరిహారం చెక్కులు రావడం హాస్యాస్పదం అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు ఆధికార పార్టీ నాయకులతో కుమ్మకై పంట నష్ట పోయిన అసలైన అన్నదాతలకు అన్యాయం చేయడం బిఆర్ఎస్ ప్రభుత్వానికి కొమ్ముకాయడమే అని అన్నారు. మరోప్రక్క పోడు భూముల పేరిట గ్రామాలలో లేని వారికి వ్యవసాయం చేయని వారికి ఉద్యోగుల ఒక్కొక్క కుటుంబానికి సుమారు లక్ష రూపాయల పరిహారం చెల్లించడంతో అధికారులు నాయకులు కుమ్మకైన విషయంతేటతెల్లమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ప్రధాన కార్యదిర్శి చార్ల శివారెడ్డి, ఎన్ఎస్‌యుఐ డివిజన్ అధ్యక్షులు బేటి భరత్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తమ సురేష్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్ సింగ్, మండల అధ్యక్షులు బావుసింగ్, బిసిసెల్ మండల అధ్యక్షులు కుసుంబ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం పరిహారం అవకతవకల బాధ్యుల పై చర్య తీసుకోవాలి

**చెన్నారావుపేట సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

పంట నష్ట పరిహారం అవకతవకల పై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల నాయక్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మాసాలలో కురిసిన అకాల భారి వర్షానికి మండలంలో వివిద పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిని రైతులు నష్ట పోయారన్నారు. రైతులకు పరిహారం మంజూరులో అధికారులు అడుగడుగున మోసం చేశారన్నారు. నిస్పక్ష పాతంగా వ్యవహరించాల్సిన అధికారులు అధికార పార్టీ నాయకులతో కుమ్మకైయ్యారన్నారు. దీంతో పంటలు కోల్పోయిన రైతులకు అన్యాయం జరిగిందన్నారు. భూమిలేని మరికొంత మందికి గుంటా భూమి లేని మరికొంత మందికి వేలాది రూపాయల పరిహారం వచ్చాయన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యం అని చెప్పుతున్న ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తలకే లాభం జరిగిందన్నారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలిచి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వెకట్‌రెడ్డి, యాకయ్య గౌడ్, రమేష్ యాదవ్, తప్పెట రమేష్, రమేష్, భద్రునాయక్, బండి హరీష్, రాజు, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాల్లోన వైద్య శిబిరాలు



**చెన్నారావుపేట సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం వైద్య శిభిరాలు ఏర్పాటు చేశారు. మండలంలోని గొల్ల పల్లె గ్రామంలో జ్వరాలు విజృంభించి మంచంపట్టారు ఈ మేరకు వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో గొల్లపల్లె, కందిగడ్డ తండా, బూరుకుంట తండాల్లో వైద్యాధికారిని సరోజ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. అలాగే కోనాపురం గ్రామంలో డెగ్యూ కేసులు నమోదు కావడంతో నర్సంపేట క్లబ్ సబ్‌యూనిట్ మలేరియా అధికారి నందా ఆధ్వర్యంలో దోమలమందు పిచికారి చేశారు. ఈ సంధర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాదులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అలాగే పారుశుధ్యనివారణకు గ్రామపంచాయితీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ వెంకటేశ్వర్‌రావు, సూపర్‌వైజర్ రాంమేల్, సిబ్బంది శివాజీ, వెంకట్‌రెడ్డి, లలిత, సుధారాణి, పుష్పలీల, స్వేత తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## సంక్షేమ పథకాలు పేదలకు వరం : ఎమ్మెల్యే పెద్ది



**దుగ్గొండి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ బడుగు బలహిన వర్గాలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు వరంలాంటిదని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుధర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మల్లపల్లి గ్రామంలో వివిద పార్టీల నుండి పెద్ది సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసిన ప్రతికార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు. కర్యకర్తలు పార్టీ కోసం నిరంతరం సైనికుడి లా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ శాన బోయిన రాజ్‌కుమార్, బూర చందుగౌడ్, చల్లాటి జయ్‌పాల్‌రెడ్డి, తడక కొమురయ్య, గణేష్, గుండెబోయిన రమేష్, రాజు, ప్రశాంత్, రవి, కిరణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం అందించడంలో అవకతవకలు



**దుగ్గొండి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

అకాల వర్షంతో పంటలు నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించడంలో పాలకులు పూర్తిగా విఫలం ఆయ్యారని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చిలో కురిసిన భారి వర్షాలకు రైతుల పంటలు నష్టం జరిగిందన్నారు. నష్ట పరిహారం అందక అన్యాయం జరిగిందన్నారు. భూమి లేని వారికి టీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులు కుమ్మకై భూమి లేని వారికి పంట నష్ట చెక్కులను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రెల్ల బాబు, నాయకులు చెన్నూరి కిరణ్ రెడ్డి, ఒలిగె నర్సింగారావు, సర్పంచ్ పెండ్యాల మమతరాజు, రత్నాకర్ రెడ్డి, ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, రేవూరి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నర్సంపేట సెప్టెబంర్ 7 ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని గీతాంజలి డిజి పాఠశాలలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చిన్ని కృష్ణుడి వేశాదరణ ఎంతో సుందరంగా అలరించిందని అన్నారు. అందరికి శ్రీకృష్ణాష్టమి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో ప్రిన్సిపాల్ సౌజన్య, ఉపాధ్యాయులు హస్య, కుండె అనిత, శ్రీలక్ష్మి, వినిత తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేటలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి**

**వెంకటాపూర్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.కె తాజోద్దీన్**



**వెంకటాపూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వెంకటాపూర్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.కె తాజోద్దీన్ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి జయంతిని పురస్కరించుకొని గురువారం యాదవ సంఘం అధ్యక్షులు చెవుల గట్టయ్య, నిర్వహణ కమిటీ కార్యదర్శి జనక రాజు ఆధ్వర్యంలో ఉట్టికొట్టే పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తాజోద్దీన్ మాట్లాడుతూ మనదేశ సంస్కృతి గొప్పదని, భిన్నత్వంలో ఏకత్వం ఒక్క భారతదేశంలోనే ఉందని ఆయన అన్నారు. గ్రామంలో ప్రజలు వివాదాలకు పోకుండా స్నేహపూర్వకంగా మెలగాలని ఆయన సూచించారు. మూఢ నమ్మకాలను నమ్మవద్దని, ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులు రిటైర్డు ఉపాధ్యాయులు కీ.శే చెవుల రంగయ్య స్మారకార్థం ఆయన కుమారుడు చెవుల శ్రీపాల్ యాదవ్ స్పాన్సర్ చేశారు. ఉట్టి కొట్టి బహుమతి గెలుచుకున్న వారిలో గ్రామ సర్పంచ్ గట్టు కుమారసా ్వమి ఉన్నారు. సర్పంచ్ కు బహుమతి రూ. 1016 లు ఎస్సై చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పత్రి దశరథం, కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ, సర్వర్ అహ్మద్, ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు కొత్తపల్లి ఆనందం, యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు, అల్లం ఓదెలు యాదవ్, చెవుల శ్రీపాల్ యాదవ్ నిర్వాహకులు చెవుల జనకరాజు, చెవుల గణపతి, ఎలిమిల్ల రమేష్, భూక్య తిరుపతి, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు రేపాల సత్యనారాయణ, గ్రామపెద్దలు అంతటి రాము, ముడిగె రాజ్ కుమార్, గట్టు శ్రీనివాస్, అధ్యక్షులు పొన్నం గౌడ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**-డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్‌తో ఇంటికి ఒకరు -గ్రామాలలో పారిశుద్ధ్య పనులు శూన్యం -వైద్య శిభిరాలను ఏర్పాటు చేయాలి**

**-రాష్ట్ర మాలనాడు ప్రచార కార్యదర్శి పల్లికొండ యాదగిరి**



**మంగపేట రూరల్, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలకు చిన్న .. పెద్ద అనే తేడా లేకుండా పట్టణాలలో గ్రామాలలో ఏజెన్సీ పల్లెల్లో ఇంటికి ఒకరు .. ఇద్దరు చొప్పున విష జ్వరాలైన డెంగీ, మలేరియా భారిన పడి ప్రైవేటు హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ డబ్బులు ఖర్చు పెడుతున్న చివరకు ప్రాణాలకు గ్యారెంటీ లేని పరిస్థితిలో ఉన్న వారి ఆరోగ్యంను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసి మరికొన్ని నెలల్లో ఎన్నికలు ఉన్నందున ఎలా గెలవాలి ప్రతిపక్ష పార్టీలను ఎలా ఓడించాలనే ఎత్తు గడల మీద ఉన్న శ్రద్ధ పేద ప్రజలు లేదని రాష్ట్ర మాలనాడు ప్రచార కార్యదర్శి పల్లికొండ యాదగిరి ఆరోపించారు. ప్రలజు విషజ్వరాల భారిన పడిన లక్షల రూపాయలు ఖర్చుల పెట్టి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నారని, పేద ప్రజల ఆరోగ్యం విషయంపై ప్రభుత్వం హాస్పిటల్‌లో మెరుగైన వైద్యసదుపాయాలను కల్పించిన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రోజురోజుకు విషజ్వరాలు విజృంభిస్తున్నా వైద్యాధికారులు చలనం లేకుండా ఉన్నారని, నిత్యం ఎక్కడో ఒక చోట డెంగ్యూతో మరణిస్తున్నారని, ఆరోగ్యశాఖ అధికారులు డెంగ్యూ, మలేరియా జ్వరాలు లేవని బాహటంగానే అంటున్నారని, మరి వందల మంది జ్వరాల భారిన పడి ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎందుకు ఉంటున్నారో వైద్య అధికారులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా గ్రామాలలో పారిశుద్ధ్య పనులు వేగవంతంగా చేపట్టి గ్రామాలలో వైద్యకేంద్రాలు నిర్వహించాలని, ప్రభుత్వం ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చి పేద ప్రజలకు మంచి వైద్య సౌకర్యాలు కల్పించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.

## రమణక్కపేటలో హెల్త్ క్యాంప్ నిర్వహించిన డాక్టర్ యమున



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** గురువారం చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రమణక్కపేట గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలందరికీ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. గురువారం హెల్త్ క్యాంప్‌ని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ యమున, ముత్తమ్మ హెచ్‌వీ, భాగ్యలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. గురువారం చూసిన ఓపీలు 56 అందులో జ్వరం ఉన్నవాళ్లు 14 మంది, వారికి మలేరియా, టైఫాయిడ్ పరీక్ష చేయగా వారికి నెగిటివ్‌గా నిర్ధారణయ్యింది. అలాగే హాస్పిటల్‌లో క్షయ వ్యాధి అనుమానితులకు తెమడ పరీక్షలు నిర్వహించడం జరిగింది.

## శ్రీ హేమచల ఆలయంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి, ఆలయ చైర్మన్ ముకుందం, కమిటీ సభ్యులు శ్రీనివాసచారి, ఆలయ అర్చకులు రాఘవాచార్యులు, రాజశేఖర వర్మ, ఈశ్వర్ చంద్ శర్మ, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ముందుగా మల్లూరు గ్రాంమలోని యాదవ సంఘం వారు పూర్వం నుండి వస్తున్న ఆచారం సాంప్రదాయం ప్రకారం ఆలయానికి చేరుకొని చింతామణి వద్ద స్నానాలు చేసి స్వామివారిని కుటుంబ సభ్యులతో దర్శించుకోని దేవాలయ ప్రాంగణంలో ఉన్న వేణుగోపాల స్వామివారికి అభిషేకాలు, పూజలు నిర్వహించి, పిల్లలు, పెద్దలు ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.



# ములుగు వార్త

## తునికాకు బోనస్ డబ్బులు అర్హులకు అందేలా చేయండి

**అక్రమ కలపపై విచారణ చేపట్టాం : డీఎఫ్‌వో**



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:** తునికాకు బోనస్ డబ్బులు అందేలా చర్యలు చేపట్టామని ములుగు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ అన్నారు. స్థానిక అటవీశాఖ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016 నుండి తునికాకు బోనస్ డబ్బులు అర్హులైన వారికి తమ తమ బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇటీవల అనర్హుల ఖాతాల్లో జమైన డబ్బులపై విచారణ చేపడతామని అన్నారు. అక్రమ కలపపై విచారణ చేపట్టామని రోజులలో వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

## మహిళా రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:** మహిళా శిశు సంక్షేమాభివృద్ధిశాఖ , సఖి కేంద్రం ద్వారా మహిళా రక్షణ చట్టాలపై అవగాహన సదస్సును గురువారం స్థానిక పీఎంఆర్‌సీ డిగ్రీ కళాశాలనందు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమాభివృద్ధిశాఖ లీగల్ కౌన్సిలర్ ప్రణయ్ ప్రసాద్ మాట్లాడుతూ వరకట్న వేధింపులు, లైంగిక హిసం, గృహహింస, ఫోక్సో చట్టం గురించి వివరించారు. అనంతరం ఐటి అసిస్టెంట్ కిరణ్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీల యొక్క పాత్రపై అవగాహన కల్పించారు. సైకాలజీ సోషల్ కౌన్సిలర్ కల్పన మాట్లాడుతూ గృహాలలో మరియు పని చేసే చోట లైంగిక వేధింపులు, మరియు ఆడ పిల్లల అక్రమ రవాణా వంటి చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఇంచార్జి శ్రీలత, మౌనిక, అఫ్రోజ్ భేగం, సుష్మిత, అనూష, సరిత, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం

**నల్లబెల్లి సెప్టెబర్ 7 ప్రభాతవార్త**

మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన వేల్పుల బురుమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు ఆకుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుధర్శన్‌రెడ్డి ఆదేశానుసారం ఈ ఆర్థిక సహాయాన్ని మృతిని కుటుంబానికి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అశోక్, రవీందర్, చేరాలు శ్రీనివాస్, రేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మేడారానికి రైలు కూత..

**గత ఏడాదిలోనే కేంద్ర ప్రభుత్వ ఆలోచనలకు పదును పెట్టే దిశగా కసరత్తులు**

**రాష్ట్రంలో పాగా వేయాలనే ముమ్మర పనులు**

**ఈసారి ఆచరణలో పెట్టి పంపిన కోట్ల నిదులు ప్రతిపాదనలు**

**మూడు ప్రదేశాల్లో స్టేజీలు ఏర్పాటు**



**మేడారం, ప్రభాతవార్త :**

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మేడారానికి రైలు రాబోతుందని తెలియగానే లక్షలాది మంది భక్తులు సంబురపడబోతున్నారు. కోట్లాది మంది దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు కోరిన కోరికలు తీర్చే సమ్మక్క సారలమ్మ దేవత సన్నిధికి కేంద్ర ప్రభుత్వం రైలు మార్గం వేస్తున్నారు. ములుగు జిల్లాలోని మేడారానికి ఏకంగా రైలు మార్గం ఏర్పడబోతుంది. జిల్లాలోని పలు మండలాలకు చెందిన ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఆనందపడుతున్నారు. 100 సంవత్సరాల కాలంగా మెరుగైన రవాణా మార్గం లేక పొరుగు దేశాల భక్తులు ఇబ్బందిలు పడేది. అమెరికా, చైనా, బ్రిటిష్, స్విజర్లాండ్, బ్రిటన్, రష్యా, దేశాలకు చెందిన వ్యాపారస్తులు, ఉద్యోగులు, యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు, విద్యార్థులు, సైంటిస్టులు, ఎన్నారైలు విమానాలలో హైద్రాబాద్ వస్తున్నారు. అక్కడ నుండి వాహనాలలో మేడారాన్ని సందర్శించి, దేవతలకు మొక్కులు సమర్పించి హుండీలలో కానుకలు వేస్తున్నారు. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా మహాజాతర జరుగుతుంది.

**నిధులు కేటాయించిన కేంద్రం**

రైలు మార్గం వేసేందుకు రైల్వే శాఖను కేంద్రం ప్రతిపాదనలు పంపించమని ఆదేశించింది. ఈ క్రమంలో 1030కోట్లకు రూపొందించిన ప్రతిపాదనలు పంపించి బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు తెలిసింది. నిధులు మంజూరు కాగానే టెండర్లు వేసి పనులు చేపట్టేందుకు రూపకల్పన చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికి వరంగల్ ఉమ్మడి జిల్లాలో ములుగు జిల్లా మేడారానికి రైలు వస్తుందంటే ఆనందానికి అవదులు లేకుండా పోతుంది.

**మూడు ప్రదేశాలల్లో స్టేజీలు ఏర్పాటు**

గోదావరి ఖని వైపు నుండి మేడారం మీదుగా మణుగూరు వెళ్ళే రైలు మార్గానికి మూడు ప్రదేశాలలో స్టేజీలు ఏర్పాటు చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేశారు. అందుకు గాను మూడు టీంలకు చెందిన అధికారులు సిబ్బంది మార్చి నెలలో వచ్చి ఊరట్టం చివరన తాడ్వాయిలోని చింతలమోరి వద్ద, దామరవాయి సమీపంలోని ఉప్పుకుంట ముందట మూడు స్టేజీలను ఏర్పాటు చేసేందుకు ముగ్గు పోసినట్లు తెలిసింది. గుమస్తాలు కూలీలు ఈ పనులు చేస్తున్న క్రమంలో సమీప గ్రామాలలోని గ్రామస్తులు హద్దులు నాటుతున్న కూలీలను అడిగితే రైల్వే స్టేజీ కోసం హద్దులు చేస్తున్నామని తెలిపారని చెప్పారు. దీంతో ప్రయాణికులకు, పలు గ్రామాల ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్ళేందుకు రైలు మార్గం సుగమయం అవుతుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మృతదేహంతో రోడ్డుపై బైఠాయింపు..

**నష్టపరిహారం చెల్లించాలని ఆందోళన**

**మహముత్తారం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..మండలంలోని దౌతుపల్లి గ్రామానికి చెందిన చింతల చంద్రయ్యకు ద్విచక్ర వాహనం ఢీకొని తలలో దెబ్బతగలగా ఆసుపత్రికి తీసుకెళ్లి కుటుంబ సభ్యులు చికిత్స అందించారు. చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన తరువాత కొన్ని రోజులకు చంద్రయ్య కోమాలోకి వెళ్లడంతో హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. దీంతో మృతదేహంతో కాటారం-మేడారం రహదారిపై దౌతుపల్లి వద్ద ధర్నా చేశారు. ప్రమాదం చేసిన వాహనదారుడు చంద్రయ్య కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దీంతో వాహనాలు నిలిచిపోయాయి. మహముత్తారం ఎస్ఐ సుధాకర్ దాసరి సంఘటన స్థలానికి వెళ్లి వారిని సముదాయించి న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈమేరకు భాదితుని ఫిర్యాదు మేరకు వాహనదారునిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## తండాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే పెద్ది



**నల్లబెల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

గిరిజన తండాల సమగ్ర అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుధర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. నల్లబెల్లి మండల మామిల్ల వీరయ్యపల్లి, నాగరాజుపల్లి, వజ్జితండా రామారావు తండా, మేడపల్లి, గొల్లపల్లి, గ్రామాలకు చెందిన గిరిజన నాయకులు ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గిరిజన తండాలకు పక్కా సీసీరోడ్లు మంజూరు చేసేందుకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది నిధులు విడుదల చేయడంతో ఎమ్మెల్యే పెద్దిని అభినందించేందుకు క్యాంపు కార్యాలయంకు ఆయా గ్రామస్తులు గురువారం చేరుకున్నారు. పెద్ది మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని గిరిజన అభివృద్ధి శాఖ నుండి 44 బీటీ రోడ్లు మంజూరు అయ్యాయని వీటికి సంబందించిన పనులను త్వరలోనే ప్రారంభిస్తామని, జీవో నెంబర్ 242 ద్వారా 39 కోట్లు మంజూరు నూతన బీటీ రోడ్లతో అనుసంధానం కానున్న ఆరు మండలాలు 44గ్రామాలు తండాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు తయారుచేసి రాష్ట్రంలోని గ్రామాలను, తండాలను సర్వాంగా సుంధరంగా పక్కారోడ్లతో తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం అభినంధనీయమన్నారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే పెద్దిని అభినంధించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు పార్టీ నాయకులు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం...

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

ఈనెల 9వరకు జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు ఫ్రీ లిటిగేషన్స్, ఎలెక్ట్రిసిటీ, మోటర్, ఆక్సిడెంట్ కేసులు, ఇన్సూరెన్స్, కంపౌండింగ్ క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, మెయింటనెన్స్ కేసులు, ఫ్యామిలీ డిస్ప్యూట్, బ్యాంకు లోన్ తగాదాలు తదితర కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితాకాలం కొనసాగుతాయని, రాజీమార్గమే రాజమార్గమని ఎస్పీ తెలిపారు. లోక్ అదాలత్‌లో సామరస్య ధోరణీతో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరుగకుండా కేసులు పరిష్కారం చేసుకోవాలని ఎస్పీ కరుణాకర్ సూచించారు. క్షణికావేశంలో భార్యభర్తల మధ్య అన్నదమ్ముల మధ్య జరిగిన వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, అలాగే ఒకే గ్రామంలో నివాసం ఉండేవారు కేసులతో గొడవలు పెంచుకోవద్దని, రాజీమార్గం ద్వారా సఖ్యతగా ఉండాలని, జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.



## శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రధానం



**మహబూబాబాద్ కల్చరల్, సెప్టెంబర్07, ప్రభాతవార్త**

మహబూబాబాద్ పట్టణానికి చెందిన కనుమర్లపూడి శ్రీనివాస్ గత 23సంవత్సరాలుగా బైలింగ్వల్ స్ట్రక్చరల్ విధానంలో రెండు దశాబ్దాలకు పైగా స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను సులభంగా 50వేల మందికి పైగా అందించినందుకు గాను కేంబ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. జనవిజ్ఞాన వేధిక, వాసవిక్లబ్ ద్వారా ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ శిభిరాలు నిర్వహించారు. ఈ నెల 9న గోవాలో జరిగే స్నాతకోత్సవంలో అవార్డును ప్రధానం చేయనున్నారు. శ్రీనివాస్‌కు అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాహుల్ జోడోయాత్రో కాంగ్రెస్‌లో ఫుల్ జోష్ వచ్చింది.!

**మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, టీపీసీసీ సభ్యులు సత్యనారాయణరావు**




**భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 7:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్రతో కాంగ్రెస్‌లో ఫుల్ జోష్ వచ్చిందని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, టీపీసీసీ సభ్యులు సత్యనారాయణరావులు అన్నారు. గురువారం రాత్రి భూపాలపల్లి పట్టణంలో పాదయాత్ర నిర్వహించారు. స్థానిక అంబేద్కర్‌సెంటర్ నుంచి ర్యాలీగా.. గణేష్‌చౌక్ వరకు వెళ్లారు. జై కాంగ్రెస్.. జైజై రాహుల్ అంటూ భారీగా నినాదాలు చేశారు. ముఖ్య అతిథులుగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, టీపీసీసీ సభ్యులు సత్యనారాయణరావులు పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు రాహుల్ చేపట్టిన జోడో యాత్ర మొదటి వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు బుర్ర కొమురయ్య, గురిజాల రవి, దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, ఆకుల మహేందర్, బౌతు రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన పాక



**గూడూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

గూడూరులోని ఎస్సీ కాలనీలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి బోడ యాకయ్యకు చెందిన పూరి పాక నేల కూలింది. రెండు రోజుల క్రితమే యాకయ్యకు చెందిన రెండు పాడి ఆవులు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందగా ఆ తెల్లవారే పూరి పాక కూలిపోవడంతో ఆ కుటుంబం కన్నీటి పర్యంతమైంది. ఆవుల మృతితో సుమారు రూ.లక్ష వరకు ఆ కుటుంబం నష్టపోగా వర్షానికి వారి పాక కూడా కూలిపోవడం పట్ల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు.

# గంగమ్మ వారత్సోవాలు ప్రారంభం

## మున్నూరుకాపు ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ సెప్టెంబర్ 07

గంగమ్మ వారోత్సవాలు 2023లో భాగంగా ఉర్సు చెరువు (రంగసముద్రం)లో గంగమ్మ తెప్పోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సురేందర్ గురువారం ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రంగశాయిపేట మున్నూరుకాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం 22వ వార్షికోత్సవం సందర్భంగా రంగశాయిపేటలోని కాంక్ష కన్వెన్షన్ హాల్‌లో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. తూర్పు నియోజకవర్గంలోని మున్నూరుకాపులకు అన్ని విధాలుగా సహకరిస్తూనే వారి ఆకాంక్షల మేరకు మున్నూరు కాపు భవనాన్ని కూడా నిర్మించుకోవడంతో పాటు ఉద్యోగ సంక్షేమ సంఘం అభివృద్ధికి తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే నరేందర్ మామైన



కాటం ప్రతాప్ తృతీయ వర్ధంతి కార్యక్రమానికి ఆయన సతీమణి వాణితో హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ పిఏసిఎస్ చైర్మన్ కేడల పద్మ, జనార్ధన్, ఉద్యోగులు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# జాప్యం లేకుండా పనులు పూర్తి చేయండి

## కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

## సెంట్రల్ మీడియన్‌లలో ప్లాంటేషన్, లాండ్రో మార్టు, సెకండరీ ట్రాన్స్‌ఫర్మేషన్లు, ఎస్టిపి పనుల ప్రగతి పరిశీలన





ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ సెప్టెంబర్ 07

గ్రేటర్ వరంగల్ మహానగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జడబ్ల్యు ఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం గ్రేటర్ వరంగల్ నగరం పోతన నగర్‌లో కొనసాగుతున్న లాండ్రో మార్ట్, సెంకడరీ ట్రాన్స్ రేృమేషన్, బాల సముద్రంలోని సెకండరీ ట్రాన్మ్రేృమేషన్లు, ప్రగతి నగర్‌లో జరుగుతున్న ఎస్టీపి పనుల పురోగతిని పరిశీలించి ఆయా పనుల యంత్రాల బిగింపు, సివిల్ వర్క్ పూర్తి అయిందని, మొక్కలతఓ పరిసరాలు అలంకరించడంతఓ పాటు ఫినిషింగ్ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రాంపూర్ గ్రాండ్ ఎంట్రెన్స్ ప్రాంతం నుంచి మడికొండ, కాజిపేట్, సుబేదారి, పబ్లిక్ గార్డెన్స్ ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్యాన్ని, సెంట్రల్ మీడియన్‌లలో ప్లాంటేషన్‌లను పరిశీలించి ప్లాంటేషన్‌తో పాటు గ్యాప్ పిల్లింగ్ పూర్తి చేసి ఆయా ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కమిషనర్ వెంట సిఎంహెచ్ ఓ.డా రాజేష్, ఎస్ఇ ప్రవీణ్ చంద్ర,, హెచ్ఓ రమేష్, ఇఇలు రాజయ్య, డిఇ రవికుమార్, ఎఇలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో నగర మేయర్

ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ సెప్టెంబర్ 07

తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ వారి సహకారంతో బజ్జూరి ఆర్గనైజేషన్, కృష్ణ సొసైటీ, కాకతీయ మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యంలో వరంగల్ స్టేషన్ రోడ్డులో గల రాధాకృష్ణ గార్డెన్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సంగీత నృత్యోతనసవ వేడుకలకు నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి పూర్ణచందర్, ఆచార్య వి. తిరుపతయ్య, ప్రొ. వెంకటేశ్వర్లు, డాక్టర్ శివ నాగయ్య, లక్ష్మణచారి, సూత్రపు అభిషేక్, బజ్జూరి పావని, తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో కల్తీగాళ్ళ సంఖ్య ఎక్కువైంది

## తూర్పు బిజెపి ఆధ్వర్యంలో సనాతన ధర్మంకు మద్దతుగా నిరసన

## తమిళనాడు డి.ఎం.కె పార్టీ మంత్రి ఉదయ నిధి స్టాలిన్ దిష్టిబొమ్మ దగ్ధం

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుల కుసుమ సతీష్ బాబు

వరంగల్ సెప్టెంబర్ 07 ప్రభాతవార్త:

సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తమిళనాడు డి.ఎం.కె పార్టీ మంత్రి ఉదయ నిధి స్టాలిన్ దోష్టిబొమ్మను వరంగల్ తూర్పు బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నాయకులు గంట రవికుమార్, వన్నాల వెంకటరమణ, అల్లం నాగరాజు తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు మట్లాడుతూ సనాతన ధర్మం అంటే తెలియని ప్రతీ దద్దమ్మ మూర్ఖంగా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రపంచ దేశాలు హిందూస్తాన్‌ని గౌరవించి దేశ ప్రధాని నరేంద్ర మోడీని స్వాగత్తిస్తుంటే హిందుగాళ్ళు బొందుగాళ్ళు అని ఒకడు సనాతన ధర్మం కోసం మరొకడు వెధవ వేషాలు వేస్తున్నారని మండిపడ్డారు. హిందువులపై చులకన చేసి మాట్లాడడం కల్తీగాళ్లకు ఫ్యాషన్ అయ్యిందని హిందువులపై హేళన చేస్తే తాట తీయడమే కాదు తలకాయలు తీస్తామని హెచ్చరించారు. భారతదేశంలో ఉండాలంటే వందేమాతరం అనాల్సిందేనని ఇష్టం లేని వాల్లు దేశాన్ని విడిచిపెట్టి పోవచ్చని హిందువులు అందరూ ఏకథాటిపైకి వచ్చి పోరాటం చేయాలని సూచించారు. డి.ఎం.కె పార్టీ మంత్రి ఉదయ నిధి స్టాలిన్ సనాతన ధర్మం పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని అఖండ భారత దేశానికి క్షమాపణ చెప్పాలని లేకుంటే దేశ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. ఓట్ల కోసం దేవుళ్లను మొక్కుతూ పీఠాధిపతుల కాళ్ళ దగ్గర మోకారిల్లి అధికారంలోకి వచ్చాక హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పవిత్రమైన తెలుగు నాయి బ్రాహ్మణుల కులంలో పుట్టిన ఉదయ నిధి స్టాలిస్ పార్టీతో పాటు సనాతన ధర్మాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భరతమాతను కొనియాడనివ్వం అని ఒకడు అంటాడు ఎన్నికలు వస్తున్నాయని హిందువుల సంక నాకడానికి వస్తున్నారని హిందూ బంధువులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మన హిందూ ధర్మాన్ని కాపాడుకోక పోతే ఇప్పటికే మన పిల్లపై ఇండ్లపై ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని హెచ్చరించారు. కారు కాంగ్రెస్ రెండు హిందూ ధర్మాన్ని తాకట్టు పెట్టే అవకాశావాది పార్టీలని దేశంలోని హిందువులు హిందూ ధర్మాన్ని కాపాడే బిజెపి ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునా రెడ్డి, కనుకంట్ల రంజిత్, శ్రీనివాస్ గుప్తా, ఆడెపు వేంకటేష్, కోమాకుల నాగరాజు, ఓం ప్రకాష్ కొలారియా, మాచర్ల దీన్ ధయాళ్, బండి సుజాత, గోవింద్ సింగ్, ఒంటెల ప్రసాద్, చిలువేరు రాజేందర్ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# విషజ్వరాలతో వాగు దాట లేక ఇబ్బంది పడుతున్న కొండాయి, మల్యాల గ్రామస్తులు



## -పట్టించుకోని అధికారులు .. కాంగ్రెస్

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

ఏటూరునాగారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు నియోజకవర్గ ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.అయుబ్ ఖాన్ మాట్లాడుతూ.. భారీ అకాల వర్షాల కారనంగా జూలై నెలలో చెరువులు తెగి జంపన్న వాగు పొంగి ములుగు జిల్లాలో వివిధ గ్రామాలు నీట మునిగిపోయాయి. అందులో కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామస్తులు ప్రాణ నష్టం, అస్తినష్టం, సర్వసం కోల్పోవడం జరిగిందని, దాతల సహకారంతో మనుషులుగా ఉన్నారని అన్నారు. కొండాయి బ్రిడ్జి కూలిపోవడంతో మళ్ళీ కొండాయి ప్రజలు దిక్కులేని వారిగా మిగిలరు అని, వర్షాకాలం కాబట్టి సీజన్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాడ్ వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయని, ర్రాతి వేళల్లో తేళ్ళు, పాములు, విష పురుగులతో భయ ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. కడుపునొప్పి వచ్చిన, జ్వరం వచ్చిన వాగు దాటడానికి బోటు లేకుండా పోయిందని, ప్రజలు దిక్కులేని వారిలా భయపడుతున్నారని అన్నారు. వెంటనే బోటును ఏర్పాటు చేయాలని, వైద్యశాలను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు ఎండి.రియాజ్, టౌన్ అధ్యక్షులు ఎండి.సులేమాన్, వర్కింగ్ టౌన్ అధ్యక్షులు సరికొప్పుల శ్రీనివాస్, జిల్లా మహిళా నాయకురాలు కట్కూరి రాధికా, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# నియోజకవర్గ అభివృద్ధే నా ఎజెండా

**- నా లెటర్ ప్యాడ్ మీద వచ్చిన పనులు మాత్రమే చేశాను**
**- రాజయ్య నా గెలుపుకు సహకరిస్తారని ఆశిస్తున్నా**
**- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**



స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) : తనకు వ్యక్తిగత ఎజెండా లేదని నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమమే తన ఎజెండా అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. గురువారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం మాట్లాడారు. ఎవరో చేసిన పనులను తాను చెప్పుకోవడం లేదని, స్వయంగా తన లెటర్ ప్యాడ్ మీద వచ్చిన పనులను మాత్రమే చేశానని చెప్పానన్నారు. నియోజకవర్గంలో 65కోట్ల విలువైన పనులకు నిధులు మంజూరు చేయించానన్నారు. 2023లో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 2014, 2018లో రెండు పర్యాయాలు రాజయ్యకు పార్టీ అవకాశం ఇచ్చినప్పుడు ఆయన విజయానికి తన వంతు కృషి చేశానన్నారు. తన విజయానికి కూడా సోదరుడు రాజయ్య సహకారం ఉంటుందని ఆశిస్తున్నానని అన్నారు. అలాగే ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రుల సహకారం కూడా తీసుకుంటానన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కనీస పరిజ్ఞానం లేకుండా బీజేపీ మాట్లాడడం విడ్డూరంగా ఉందని, రాష్ట్రంలో పూర్తిగా పడిపోయిన బీజేపీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పరిస్థితి కప్పలతడక వలే ఉందన్నారు. ఔర్ ఏక్ దక్కా కేసీఆర్ సీఎం పక్కా అని ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎం అవుతారని అన్నారు. గిరిజనుల సంక్షేమానికి కేసీఆర్ కృషి చేశారని అందులో భాగంగా గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడం ఆరు ఉన్న రిజర్వేషన్ శాతాన్ని పదికి పెంచడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని నియోజకవర్గ కేంద్రంలో బంజారా భవన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. తనకు ఎమ్మెల్సీ కోటాలో వచ్చే ఐదుకోట్ల నిధులలో రెండుకోట్లు మన ఊరు మనబడి అభివృద్ధికి ఖర్చు చేయగా మిగిలిన మూడుకోట్లు నియోజకవర్గంలోని అన్నికులాల కమ్యూనిటి హాళ్లకు మంజూరు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలు తనను అధిక మెజార్టీతో గెలిపిస్తారనే నమ్మకం ఉందన్నారు. సమావేశంలో జిల్లా జడ్పీ ఛైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల ఛైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్ర వెంకటస్వామి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పోగుల సారంగపాణి, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, బూర్ల లతా శంకర్, గన్ను నర్సింహులు, పీఏసీఎస్ ఛైర్మన్ తీగల కరుణాకర్‌రావు, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నాగరబోయిన యాదగిరి, బూర్ల శంకర్, నీల గట్టయ్య, గాదెపాక సుధాకర్‌బాబు, రాజేష్‌నాయక్, పల్లెరవీందర్ పాల్గొన్నారు.

## పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు భారత్ జోడో యాత్ర

జనగామ టౌన్, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) :



ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం జనగామ పట్టణ, మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో జనగామ టౌనంలోని రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ జనగామ, పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మండల అధ్యక్షులు కొన్నె మహేందర్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర కృష్ణస్వామి, జక్కుల వేణుమాదవ్, ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ చింత కింది మల్లేశ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జఫర్‌షరీఫ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.మజీద్, జనగామ సీనియర్ నాయకులు తోటసత్యం, కట్టకృష్ణ, కాముని శ్రీను, రంగురవి, రఘురాకూర్, మండల ఉపాధ్యక్షులు ఎండి.సర్వర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పట్టణుపాధ్యక్షులు పిట్టల రాజు, సుల్తాన్ గోవిందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్ర

జనగామ టౌన్, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) :



రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీని జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు నిర్వహించారు. అనంతరం ర్యాలీనుద్దేశించి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ భారత్ జోడోయాత్ర పేరుతో యాత్ర మొదలు పూర్తిచేసి నేటికి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు ఖర్గే ఆదేశాల మేరకు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు జిల్లాకేంద్రంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా , పట్టణ, మండల నాయకులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు

చిల్పూర్, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) : చిల్పూర్ మండలం చిల్పూర్ గుట్ట శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో గురువారం స్వామివారికి కృష్ణాష్టమి సందర్భంగా ఉయ్యాల సేవ, ప్రసాద గోష్టి ఆశీర్వచనం ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, రాజశేఖర్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు

పాలకుర్తి, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) :



పాలకుర్తిలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రావణమాసం ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సోమేశ్వర ఆలయం నుంచి ఓంకారేశ్వర ఆలయం వరకు శ్రీ సోమనాథ ఆలయం వరకు ఊరేగింపుగా ఉత్సవమూర్తులతో స్వామివారి పల్లకి సేవ పద్మశాలి వాహనకారులు నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని మండలకేంద్రంలోని గుడివాడ చౌరస్తాలోని యాదవ కులస్తులు ఉట్టికొట్టే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బొడ్రాయి నుంచి పంచగుళ్ల వరకు డప్పువాయిద్యాలతో యాదవ కులస్తులు తరలివచ్చారు. గ్రామంలోని ప్రజలందరు కాకుండా మండలంలోని వివిధ గ్రామాల నుంచి అధికసంఖ్యలో తరలివచ్చి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది యాదవ కులస్తులు సలేంద్ర సోమన్న, జిట్టబోయిన యాకయ్య, చిలువేరు గట్టయ్య, కత్తుల సోంమల్లు, చిలువేరు గణేష్, యాకయ్య, కొంగర ఐలోని, బెల్లి యుగంధర్, కత్తుల గణేష్, సతీష్, సంపత్, రాజు, సందీప్, రామన్న, భిక్షపతి, శంకర్, సోమన్న, యాకయ్య, సీతారాములు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సర్పంచ్ పోగుల ఆర్థికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) : మండలంలోని చాగల్లు గ్రామంలో బూర్ల బుచ్చమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఈసందర్భంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పోగుల సారంగపాణి, బుచ్చమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి రూ.2వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చేపూరి ప్రభాకర్, గ్రామశాఖ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్, ముదిరాజ్ కులస్తులు, పెద్దమనుషులు, పార్టీ శ్రేణులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జన్మాష్టమి రోజున అలరించిన చిన్నారుల వేషధారణ

జనగామ, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) :



శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా గురువారం గీతా శ్రమంలో నిర్వహించిన వేడుకలలో రెండు వందల మంది బాలబాలికలు వివిధ రకాల వేషధారణలు వేసి ప్రేక్షకులను అలరించారు. ఉదయం జెండావిష్కరణతో వేడుకలు ప్రారంభమై గీతాశ్రమం దేవాలయం, బాలభారతి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో కూచిపూడి మైత్రేయ కళాక్షేత్రం గురూజీ సుకేష్ శిష్యులు అనేక మంది ఈ వేడుకలో పాల్గొన్నారు.పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వేషధారణ, శ్లోకాలు, పద్యపఠనం, చిన్నకథలు, నృత్యం అంశాలలో ప్రదర్శన ఇచ్చారు. లయన్స్‌క్లబ్ జనగామ బి.బాయిజ్ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు. విద్యార్థులకు జ్ఞాపికలు ఇచ్చి ప్రోత్సహించారు. శోభాయమానంగా జరిగిన ఈ కార్యక్రమంలో గీతాశ్రమం అధ్యక్షులు కొడిపాక ప్రభాకర్, తాళ్లపల్లి నాగరాజు, కొడిపాక బాలరాజు, బాలభారతి నాయకులు త్రిపురారి సూర్యప్రసాద్, పద్మ, శశితేజ, రాజేశ్వర్ భార్గవ్, కన్న శ్రీనివాస్, డా.డి.శివశంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ర్యాలీ

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) : కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులురాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ, టీపీసీసీ రపధాన కార్యదర్శి సింగపురం ఇందిర పిలుపుమేరకు మండల అధ్యక్షులు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన గురువారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద నుంచి కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, మాజీ జడ్పీటీసీ గుర్రం యాదగిరి, కిసాన్‌సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, యూత్ అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, గ్రామశాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జూడోయాత్ర విజయవంతంపై కాంగ్రెస్ శ్రేణుల ర్యాలీ



**పాలకుర్తి, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) :** ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ వ్యాప్తంగా తలపెట్టిన హాత్ సే హాత్ జూడో యాత్ర కార్యక్రమం విజయవంతమై ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి రాజీవ్ చౌరస్తా మీదుగా గుడివాడ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సబ్బండ వర్గాలను కలుపుకుంటు ప్రతి పేదవాని గుండె తలుపులు తడుతూ వారి సాధక బాధకాలు రాహుల్‌గాంధీ హాత్‌సే హాత్ జోడో యాత్ర ద్వారా వినడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశలకు అనుకూలంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జలగం కుమార్, చక్రాల రఘు, ఎ.మల్లారెడ్డి, శ్రీనివాస్, ఆదినారాయణ అనుబంధ సంఘాల అధ్యక్షులు భాస్కర్‌నాయక్, గాదెపాక భాస్కర్, బైకాని ఐలేష్, గోనె మహేందర్‌రెడ్డి, మాదాసు హరీష్, కమ్మగాని నాగయ్య, బొమ్మగాని భాస్కర్, ఓమేశ్వర్, రవి, ఎల్లయ్య, రామచంద్రు, చంద్రయ్య, రమేష్, భార్గవ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

### క్రీడారంగం ఇన్‌చార్జిగా తాళ్లపల్లి మోహనకృష్ణ



**జఫర్‌గడ్, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) :** జఫర్‌గడ్ మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి మోహనకృష్ణను క్రీడారంగం ఇన్‌చార్జిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హిమ్మత్‌నగర్ గ్రామంలోని చాలా మంది యువకులు ఉన్నారని, వారందరిని ఎవరెవరికి ఏఏ క్రీడల్లో రాణిస్తారు తెలుసుకుని వారందరికి ప్రోత్సహిస్తూ కృషి చేస్తున్నానని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాస్తే ఎంతో భవిష్యత్ ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు కనుమరుగవుతున్నాయని, తన దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని కమిటీ అధ్యక్షుడు సహా సభ్యుల సహకారంతో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఎం రాస్తారోకో

**పాలకుర్తి, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) :**



కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు ధరల పెరుగుదలపై సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజావేదిక విధానాలకు నిరసనగా రాజీవ్‌చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమంకోసం కృషి చేయడం లేదని విమర్శించారు. ప్రజలపై ధరల భారాన్ని మోపి కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతుందని తీవ్రంగా మండిపడ్డారు. సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితుల నేపథ్యంలో తక్షణమే అనుకూల విధానాలు చేపట్టాలని కోరారు. నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని విద్య, వైద్య సౌకర్యాలను ప్రజలకు ఉచితంగా అందించాలన్నారు. ఇండ్ల స్థలాలు లేని పేదలందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సోమసత్యం, సోమ అశోక్, బెల్లిసంపత్, ముస్కు ఇంద్రారెడ్డి, సోమన్న, పనికర రాజు, భాస్కర్, కొమురయయ, వెంకన్న, కుమార్, ఎల్లయ్య, సాంబాజీ కొమురయ్య పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**జఫర్‌గడ్, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) :** జఫర్‌గడ్ మండలం తిమ్మంపేట గ్రామంలో ఎల్లంపల్లి ఉప్పలయ్య గత వారం క్రితం మరణించడంతో మృతుడి కుటుంబ సభ్యులను జెడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్ పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా ఉప్పలయ్య మృతిచెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యం అందచేశారు. పాక్స్ డైరెక్టర్ అబ్బరబోయిన నాగరాజ్, గ్రామశాఖ అధ్యక్షులు నూకల మల్లేశ్‌యాదవ్, మాజీ పాక్స్ డైరెక్టర్ కుంబోజి శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ నాయకుడు వార్డు సభ్యులు జోగు స్వామి, పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, మళ్లం లింగమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ జోడో విజయోత్సవ ర్యాలీ

**బచ్చన్నపేట, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) :**



ప్రజాసమస్యల పరిష్కారానికై కాంగ్రెస్ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్‌జోడో యాత్ర కార్యక్రమం నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ జోడో యాత్ర విజయోత్సవ సభ నిర్వహించారు. మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బచ్చన్నపేటలో పలువీధుల గుండా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధికసంఖ్యలో పాల్గొని విజయోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, జంగిటి విద్యనాథ్, వంచ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానలను ఎండకట్టేందుకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్‌గాంధీ నేతృత్వంలో చేపట్టిన ప్రతిష్టాత్మక భారత్‌జోడోయాత్ర విజయవంతమైన సందర్భంగా మండలంలోని పలు గ్రామాలతో పాటు మండలకేంద్రంలో పలు వీధులగుండా భారీర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పేదలకు అందడం లేదని, కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకు అందుతున్నాయని వారు ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పడమటి కేశవాపూర్, సర్పంచ్ గిద్దెల రమేష్, అల్వాల ఎల్లయ్య, వినుకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జోడోయాత్ర విజయోత్సవ సంబరాలు

**తరిగొప్పుల, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) :**



ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ సీనియర్‌నాయకుడు వగలబోయిన యాదగిరి మాట్లాడుతూ జోడో యాత్రతో రాహుల్‌గాంధీ దేశ ప్రజల కష్టాలను తెలుసుకోవడం జరిగిందని, రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్‌పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో అర్జుల పోషిరెడ్డి, ఇంద్రారెడ్డి, దామెర లూకా, గోరంతల వీరన్న, మూల రాములు, ఎర్రవెల్లిపోచయ్య, కత్తుల సాయిరెడ్డి, అర్జుల అరుణ్‌రెడ్డి పాల్గొన్నారు.

# భూ ఆరోపణలు అవాస్తవం

**తరిగొప్పుల, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) :**



ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై ప్రొఫెసర్ తిరుపతి బుధవారం చేసిన భూ ఆరోపణలు సరికాదని బొత్తలపర్రె గ్రామానికిచెందిన గిరిజనులు అన్నారు. మండలకేంద్రంలోని స్థానిక అంబేద్కర్ ఆవరణలో విలేరుల సమావేశంలో గిరిజనులు మాట్లాడుతూ ప్రొఫెసర్ తిరుపతి చేసిన భూ ఆరోపణలు సరికాదని, ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి ఆయన భూమికి ఎలాంటి సంబంధం లేదని కావాలని ప్రతిపక్షాలు మరికొంతమంది కలిసి రాజకీయ లబ్ధికోసమే చేస్తున్న కుట్రలో భాగమే అన్నారు. ముత్తిరెడ్డికి ప్రజల్లో ఉన్నటువంటి ఆదరణను చెడగొట్టేందుకే ఇలాంటి ఆరోపణలు తప్ప భూమి కబ్జా వాస్తవం కాదన్నారు. ప్రొఫెసర్ తిరుపతిపై ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అనుచరులు దాడికి పాల్పడుతున్నారనడంలో ఏమాత్రం వాస్తవం లేదని, బొత్తలపర్రె గ్రామ ఉపసర్పంచ్ భూక్య దేవ్‌సింగ్ విమర్శించారు. మా పూర్వీకుల పేరున ఉన్న భూమిని అక్రమంగా ముమ్మాటికి తప్పుడుపత్రాలు సృష్టించి రిజిష్టర్ చేసుకుని తిరుపతి చేసునతన్న కుట్రలో భాగమే అన్నారు. ఉపసర్పంచ్ వెంట భూక్య స్వరూప, దేశ్య, శారద రవీందర్, రాజు, తిరుపతి, సువాళి, భాగ్యమ్మ, రాజ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో రాణించాలి

**బచ్చన్నపేట, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) :** విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ కీర్తి ప్రతిష్టలను కాపాడాలని వాణి హైస్కూల్ ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత పృథ్వీరాజ్ అన్నారు. ఈమేరకు గురువారం మండలకేంద్రంలోని హైస్కూల్ పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు తమవంతు కృషి చేస్తున్నామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమకు తగిన ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మేకల శ్వేతారెడ్డి, బాబు అనిల్, పద్మ, శ్రీలత, స్వాతి, హైమావతి, శ్రావణి, బీనా, నవనీత పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# ఘనంగా విగ్రహ ద్వజ స్థంభ స్థాపన కార్యక్రమం

<u>భూపాలపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త</u>

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్ ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం పక్కన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి, జ్యోతి దంపతుల ఆద్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా మూడవ రోజు కుంభారాధనం, ఉత్త హోమములు, యంత్ర రత్న దాతు దీజన్యాసములు, విగ్రహ ద్వజ స్తంభ ప్రతిష్ట స్థాపన, అష్ట బందన సమర్పణం కార్యక్రమాలను వేద పండితుల మంత్రోఛ్చారణల మద్య వేద వాయిద్యాలు మారు మ్రోగుతున్న సమయంలో దేదీప్యమానంగా నిర్వహించారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రతిషట మహోత్సవ వేడుకల్లో నియోజక వర్గ వ్యాప్తంగా వేలాది మంది భక్తులు తరలివచ్చి తిలకించారు. ఉత్సవ వేడుక మహోత్సవ కార్యక్రమాల్లో కలియుగ



ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో తమ వంతు విరాళాలను అందజేశారు. తిరుమల వెంకటేశ్వరస్వామి సన్నిదిలో కృష్ణ శిలచే చెక్కబడిన రాయి కట్టడంతో నిర్మిస్తుననన శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహం, ఆలయం ఎంతో ప్రతిష్టతో కూడుకున్నదని ఎంఎల్ఎ అన్నారు. కేవలం 14 నెలల సమయంలో ఈ ఆలయాఇ్న భక్తుల సహకారంతో శిల్పి వెంకటేష్ బృంద సహాయంతో అనతికాలంలో నిర్మించుకోవటం భూపాలపల్లి పట్టణ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వేలాది మందిగా వచ్చిన భక్తులకు గండ్ర దంపతులు, ఆలయ కమిటీ ట్రస్ట్ ఆద్వర్యంలో ఉచిత మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

<u>భూపాలపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త</u>



గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని భూపాలపల్లి డీఎస్పీ రాములు కోరారు. గురువారం భూపాలపల్లి పోలీస్‌స్టేషన్‌లో హిందూ, ముస్లీం, క్రిష్టియన్ సంఘాలు, రాజకీయ నాయకులతో శాంతి కమిటీ సమావేశం సీఐ రాంనర్సింహారెడ్డి అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, మిలాన్ నబి ఉత్సవాలను శాంతియుతంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సామరస్య పూర్వకంగా నిర్వహించుకోవాలని సూచించారు.

## ఎస్ఆర్ డిజిలో కృష్ణాష్టమి వేడుకలు

<u>భూపాలపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త</u>



భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాల ఆవరణలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్ధినీ విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేశదారణలో ఉట్టికొట్టే కార్యక్రమంను ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాష్టమి ప్రాముఖ్యను వివరించారు. విద్యార్థులు చేసిన ప్రదర్శనలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.

## సూపర్‌బజార్ ఎండి ఆకస్మిక తనిఖీ

<u>కోల్‌బెల్ట్, సెప్టెంబర్07, ప్రభాతవార్త</u>

భూపాలపల్లి ఏరియా సింగరేణి సూపర్‌బజార్‌ను గురువారం మేనేజింగ్ డైరెక్టర్, అడిషినల్ జనరల్ మేనేజర్ పర్సనల్ శామ్యూల్ సుధాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సూపర్‌బజార్ నిర్వాహకులకు నాణ్యమైన సామాగ్రిని సింగరేణి ఉద్యోగులు అందజేయాలని, ఈ విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఉద్యోగులకు అవసరం మేరకు సరకులను కొనుగోలు చేసి అందజేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎండిగా మొదటిసారిగా భూపాలపల్లి ఏరియాకు వచ్చిన శామ్యూల్ సుధాకర్‌ను ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, డిజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం, పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు పాల్గొన్నారు.



## సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

<u>కోల్‌బెల్ట్, సెప్టెంబర్07, ప్రభాతవార్త</u>

సింగరేణిలో వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అద్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈనెల 11న ఎన్నికల నిర్వహణలో భాగంగా జాతీయ కార్మిక సంఘాలతో ఆర్‌ఎసిఎల్ సమావేశాలకు ఆహ్వానించటం జరిగిందన్నారు. ఈ చర్చలో తాము ఇద్దరము పాల్గొననున్నామని వెల్లడించారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల కాలపరిమితి ముగిసినప్పటికి సింగరేణి యాజమాన్యం ఎన్నికలను నిర్వహించనందున ఏఐటియుసి ఆద్వర్యంలో హైకోర్టును ఆశ్రయించటంతో జూన్ 23లో ఎన్నికలు నిర్వహించాలని తీర్పు ఇవ్వటం జరిగిందన్నారు. హైకోర్టు తీర్పు అనంతరం సింగరేణి సంస్థ ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించటం సాధ్యపడదని తేల్చి చెప్పిందని, దీంతో ఈనెల 11న ఆర్‌ఎల్‌సి సమక్షంలో జాతీయ సంఘాలతో సమావేశం నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా గుర్తింపు సంఘం ఎన్నికల విషయం చర్చకు రానుందని, ఏఐటియుసి మాత్రం తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తుందని అన్నారు.

## మహిళా ఉద్యోగులపై వేదింపుల పిర్యాదులపై ప్రత్యేక విభాగం

<u>కోల్‌బెల్ట్, సెప్టెంబర్07, ప్రభాతవార్త</u>



పని స్థలంలో మహిళా ఉద్యోగులపై లైంగిక వేదింపుల కొరకు అంతర్గత పిర్యాదుల విభాగంను భూపాలపల్లి ఏరియాలో ప్రారంభించటం జరిగిందని జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు వెల్లడించారు. గురువారం స్థానిక జీఎం కార్యాలయంలో సమీక్ష నిర్వహించగా డిజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం నోడల్ ఆఫీసర్‌గా, ఫైనాన్స్ మేనేజర్ సిజే సురేఖ ప్రిసైడింగ్ అధికారిగా, సభ్యులుగా ఏజిఎం జోతి, సీనియర్ అసిస్టెంట్ తాటికాయల ప్రతిభ, స్టాఫ్ నర్స్ ఉమారాణి కొనసాగుతారని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎవరైనా తమ పని స్థలంఓ ఎటువంటి లైంగిక వేదింపులకు ఎదురైనా తక్షణమే కమిటికి పిర్యాదు చేయాలని సూచించారు.

## సింగరేణి వార్షిక క్రీడల క్యాలండర్ విడుదల

<u>కోల్‌బెల్ట్, సెప్టెంబర్07, ప్రభాతవార్త</u>

భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వార్షిక క్రీడల క్యాలండర్‌ను డీజీఎం పర్సనల్ అజ్మీర తూకారాం గురువారం విడుదల చేశారు. ఈనెల 9న బాస్కెట్‌బాల్, 10న క్యారమ్స్, చెస్, 13న ఫుట్‌బాల్, 14న వాలిబాల్, 16న హాకీ, 17న బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, 18న బాల్‌బాడ్మింటన్, 19న క్రికెట్, 22న లాన్ టెన్నిస్, 24, 25న అథ్లెటిక్స్, అక్టోబర్ 1న కల్చరల్ మీట్‌ను నిర్వహించటం జరుగుతుందని ప్రకటించారు.

## దేదివ్యమానంగా వేడుకలు.!

### - వేద మంత్రోశ్చరణల మద్య గజస్తంభ స్థాపన

### - ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గండ్ర దంపతులు

<u>భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 7:</u>



భూపాలపల్లి మంజూర్‌నగర్‌లో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు దేదివ్యమానంగా జరుగుతున్నాయి. వేడుకల్లో మూడో రోజులో భాగంగా కుంభారాధనం, ఉత్తహోమములు, యంత్ర రత్నదాతు, ధీజన్యాసములతో పాటు ధ్వజ స్తంభ స్థాపన, అష్ట బంధన సమర్పణం కార్యక్రమాలను వేధ పండితుల మంత్రోశ్చరణల మద్య.. వేద వాయిద్యాల మోతలతో వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు నియోజకవర్గ వ్యాప్తం పెద్ద ఎత్తున తరలివచ్చారు. కృష్ణ శిలచే చెక్కబడిన రాయి కట్టడంతో నిర్మిస్తున్న ఆలయం అందరిని మంత్రముగ్దుల్ని చేస్తోంది. కనుల పండుగగా ఉండటంతో భక్తులు పోటెత్తుతున్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి దంపతుల నేతృత్వంలో ఎంతోవైభవోపేతంగా వేడులకు జరుగుతుండగా ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు చేపట్టారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి.. భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

<u>భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 7:</u>



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పట్టణం లోని కృష్ణకాలనీతో పాటు సుభాష్ కాలనీలో నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. పలు కాలనీల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక, రాధ వేషాదారణలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. ఉట్టే కొట్టే కార్యక్రమంలో చిన్నాపెద్దా అనే తారతమ్యం లేకుండా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నారు లంతా ఉత్సాహంగా గడిపారు. అలాగే తల్లిదండ్రులు వారివారి చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపిక, రాధ వేషాదారణలు వేసి మురిసిపోయారు.

# భారత్ జోడో యాత్ర మొదటి వార్షికోత్సవం

-జిల్లాకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ సంకల్పయాత్ర-దేశం కోసం త్యాగం చేసిన కుటుంబానికి అండగా ఉంటాం:మురళీనాయక్

మహబూబాబాద్, ప్రభాతవార్త



దేశం కోసం త్యాగం చేసిన కుటుంబానికి అండగా ఉంటామని మహబూబాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు భూక్య మురళీనాయక్ అన్నారు. గత యెడాది పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్ర నేటికి సంవత్సరం కావడంతో మొదటి వార్షికోత్సవాన్ని ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక డిసిసి కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ సంకల్పయాత్ర నిర్వహించారు. అనంతరం మురళీనాయక్ మాట్లాడుతూ.. గత యెడాది రాహుల్‌గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 136రోజుల పాటు దాదాపు 4086కిలోమీటర్లు దేశంలో 12రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల మీదుగా పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలు చేసుకొని వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఏసి గదులల్లో పెరిగి మండుటెండలను లెక్కచేయకుండా వార్షానికి, చలిని పట్టించుకోకుండా ప్రజలతో మమేకమవుతూ యాత్రను కొనసాగించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఆనాడు బిజెపితోపాటు ఇతర పార్టీలనాయకులు రాహుల్‌గాంధీ యాత్ర చేయలేదని హేళన చేశారన్నారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం అనేక త్యాగాలు చేసిందని కొనియాడారు. రెండుసార్లు దేశ ప్రధానమంత్రి అవకాశం వచ్చినా త్రునప్రాయంగా వదిలేశాడన్నారు. దేశ ప్రజల శ్రేయస్సే ముఖ్యమని పదవులు అవసరం లేదని అన్నట్లు పెర్కొన్నారు. జోడోయాత్ర సమయంలో ఏన్నికలు లేవని నేను ప్రజల సమస్యలు తెసుకోవడానికే యాత్ర చేపట్టానని తెలిపారన్నారు. ఇప్పుడున్న పరిస్థితులు మతాల వారిగా, కులాల వారిగా మద్యతరగతి ప్రజలను దొచుకుంటున్నారని దళారులను తరిమికొట్టి పేద ప్రజలకు అండగా నిలువలన్నదే తన లక్ష్యం అన్నారు. వారి సమస్యలు పరిష్కరించడం ద్వారా దేశాన్ని ఐక్యంగా ఒక్కతాటిపైకి తీసుకరావొచ్చని అభిప్రాయపడ్డాడని అన్నారు. రాహుల్‌గాంధీ వరంగల్ సభలో చేసిన ఎస్సి,ఎస్టి డిక్లరేషన్‌ను పార్టీ అధికారంలోకి రాగానే చేస్తామని అన్నారు. ఈ డిక్లరేషన్‌ను గ్రామాల్లోని ప్రతి గడపగడపకు తీసుకెళ్లాలన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామన్నారు. అదే విధంగా బిసి బందు కూడా రాబోతుందని అన్నారు. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో రాహుల్‌గాంధీ పాదయాత్రతోనే ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాదించిందని అన్నారు. అదేవిధంగా దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్, మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ నాయకులు నాయిని సత్యపాల్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు పొతురాజు రాజు, జగన్, కోడి శ్రీను, భూక్య శ్రీను, రజినికాంత్, ఖలీల్, మాజీ జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి బెల్లంకొండ శ్రీనివాస్, చలమల నారాయణ, గంధసిరి శ్రావణ్, మండల మహిళ అధ్యక్షురాలు స్వర్ణలత, విజయలక్ష్మి, సురేష్, నరేష్,లింగుస్వామి, సుదర్శనచారి, పాపాయ్య, వెంకటాచారి, ఇంద్రారెడ్డి, సురేష్, రవీందర్, సంపత్, సాయితేజ,యాకుబ్,రాజేష్,నవీన్ వివిధ గ్రామ, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### ఏడాది గడిచిన భారత్ జోడో యాత్ర

సత్తుపల్లి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:

భావి భారత ప్రధాని, ఏఐసీసీ నేత, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర దేశాన్ని ఐక్యం చేయడం కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రూ. 4 వేల కి. మీటర్లు పూర్తి చేసి ఏడాదికాలం పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ,



జిల్లా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో గురువారం కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటూరి మానవతారాయ్, ఐ ఎన్‌టీయూసీ సెంట్రల్ నాయకులు రావి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, డా. రాఘమయి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ, ఐఎన్‌టియుసీ కొత్తగూడెం సింగరేణి ఏరియా కార్యదర్శి నరుకుళ్ల అప్పారావు, టిపీసీసీ



ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అనుచరులు మండల పట్టణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, కొర్రపాటి సాల్మన్ రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, టీపీసీసీ ఎన్నికల ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు కొండూరు సుధాకర్, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి,

కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో వేరు వేరు గా సత్తుపల్లి పట్టణంలో పాద యాత్రలు, ప్రదర్శనలతో భారీ ర్యాలీ చే యడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఆ పార్టీ నాయకులు జోహార్లు అర్పించారు. అక్కడి నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ జెండాలు చేబూరి రాహుల్‌గాంధీ జిందాబాద్, దేశేకి నేత రాహుల్ గాంధీ అంటూ నినాధాలు చే స్తూ బీఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి పూల మాలలు నివాళులు అ ర్పించారు. అనంతరం అక్కడి నుండి రింగ్ సెంటర్ మీదుగా బాలాజీ థియేటర్ వరకు వెళ్లి తిరిగి బోష్ బొమ్మ విగ్రహం వద్దకు చేరుకున్నారు. నాడు కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా దేశాన్ని కులమతాలకు అతీయుతంగా ఐక్యం చేయాలనే ఉద్దేశంతో భారత్ జోడో యాత్ర పేరుతో కన్యాకుమారి నుండి ప్రారంభమై 12 రాష్ట్రాలలో, 75 జిల్లాలో, 76 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో 4081 కి. మీటర్లు



ఈ జోడో యాత్రను కాశ్మీర్ వరకు కొనసాగి ఏడాది పూర్తయిన సందదర్భంగా ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు సత్తుపల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. 4 వేల కి.మీటర్లు పాదయాత్ర చేసి రాహుల్ గాంధీ చరిత్ర సృష్టించారని, పేద ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన గాంధీలను భూమి, ఆకాశాలు ఉన్నంత వరకు మనం కాపాడుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నాం

## పోషకాహారంపై అవగాహనా ర్యాలీ

ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 07

మండలంలోని చిన్నబీరవల్లి అంగన్‌వాడీ కేంద్రం 2లో పోషకాహార అవగాహనా ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈనెల 1 నుంచి 30 వరకు పోషకహార మాసంలో భాగంగా ప్రజలందరికీ అగాహన కల్పించే విధంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లలకు ఆట పాటలతో విద్యాబోధన జరుగుతుందని , బాల్యం ఇది ఎంతో అవసరమన్నారు. అధిక ఒత్తిడితో ప్రయివేట్ స్కూల్స్ నిర్వహించే విద్యాబోధన పిల్లల మైండ్‌ను ఒత్తిడికి గురిచేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో విద్యనందించే అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

మరిపెడ, సెప్టెంబర్07, ప్రభాతవార్త



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల చిన్నారులు గురువారం శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని చిన్నారులు శ్రీకృష్ణునిగా, గోపిక వేషాధారణలతో అలరించారు. శ్రీకృష్ణుని ప్రతిమను ఉయ్యాలలో ఉంచి శ్రీకృష్ణునికి ఇష్టమైన పాలు, వెన్న, అటుకులు, బెల్లం, నైవేద్యంగా సమర్పించి ఉయ్యాలలో ఊపుతూ పాటలు పాడుతూ అందరిని ఆకర్షించారు. శ్రీకృష్ణుని వేషంలో చిన్నారులు ఉట్టికొట్టి ఆనందంగా గంతులు వేశారు. మున్సిపాలిటి కేంద్రంలోని రామాలయంలో యాదవులు పుణ్యస్నానాలు ఆచరించి దేవాలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఉట్టికొట్టారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ పాఠశాలల విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యకలాపాలను నిర్వహించారు.

## 108వాహనమే ప్రసూతి గది




మరిపెడ, సెప్టెంబర్07, ప్రభాతవార్త

మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన చింత శ్వేత గురువారం పురిటినొప్పులతో 108వాహనానికి ఫోన్‌చేయగా వెంటనే స్పందించిన తొర్రూరు 108వాహనం సంఘటనా స్థలానికి చేరుకొని బాధితురాలిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు అధికం కాగా 108సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించడంతో శ్వేత మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం మరిపెడ పిహెచ్‌సిలో చేర్పించారు. ఈ సందర్భంగా 108సిబ్బంది ఉదయ్‌కుమార్, ఫైలెట్ రమేష్‌ను పలువురు అభినందించారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్07, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాకోర్టు ఆధ్వర్యంలో ఈ నెల 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మహబూబాబాద్ కోర్టులో 9న లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు పెర్కొన్నారు. ఈ లోక్‌అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, భూతగాదా, కుటుంబ, వివాహ్ సంబంద, మోటారు వాహన యాక్సిడెంట్, ఎలక్ట్రిసిటి, చిట్‌ఫండ్, బ్యాంకు చెక్‌బౌన్స్ తదితర కేసులు ఇరుపక్షాల అంగీకారంతో రాజీ చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. కక్షిదారులు తమ కేసు వివరాలతో ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో రాజీ చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అత్యధిక కేసులు రాజీ అయ్యేవిధంగా న్యాయవాదులు, పోలీసులు, ఇన్సూరెన్స్ కంపెనీవారు సహకరించాలని తెలిపారు.

## భగవద్గీత పద్యాలపోటీలలో 'భరత్' విద్యార్థుల ప్రతిభ

మధిర,సెప్టెంబర్7ప్రభాతవార్త

కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని గీతామందిర్‌లో నిర్వహించిన భగవద్గీత పద్యాల పోటీలలో పట్టణానికి చెందిన భరత్‌టెక్నోస్కూల్ విద్యార్థినిలు అన్విత,మునజా,మానస,నిచితలు అత్యుత్తమప్రతిభకనపరిచి బహుమతులను పొందారు. చదువుతో పాటు సామాజికబాధ్యతలు, పురాణ ఇతిహాసాలలో తమకున్న ప్రతిభను

## కేసిఆర్,సత్యవతి రాథోడ్‌లకు క్షీరాభిషేకం : వైస్ ఎంపిపి

నెల్లికుదురు,సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామం అభివృద్ధికిగాను ఐటిడిఏ నిధులు రూ. 2.25కోట్లతో బిటిరోడ్డు మంజూరి ఇచ్చినందుకుగాను ముఖ్యమంత్రి కేసిఆర్‌తోపాటు మంత్రి సత్యవతి రాథోడ్‌కు గ్రామంలో క్షీరాభిషేకం చేసినట్లు వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామానికి చెందిన మాల్‌బండ నుండి శ్రీహరి తండవరకు ఐటిడిఏ నిధులు రూ. 2.25కోట్లతో బిటిరోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. తాను ఎన్నోసార్లు తిరగడంతో మంత్రి స్పందించి ఈరోడ్డు మంజూరి ఇచ్చినందుకుగాను తాను గ్రామప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల యాకయ్య, గౌడసంఘం గ్రామ అధ్యక్షులు పెరుమాండ్ల శంకర్, శ్రీధర్ గౌడ్, యాకుబ్‌పాష,రుద్రారపు సమ్మయ్య,తాళ్ళ ప్రశాంత్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి అభయ ఫౌండేషన్ చేయూత

తొర్రూరు రూరల్, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త



మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన పేద విద్యార్థిని ధర్మారపు వాణిశ్రీకి ఐఐటి మండిలో సీటు సాధించినందున అభయ ఫౌండేషన్‌వారు లాప్‌టాప్‌ను అందజేశారు. విద్యార్థిని పరిస్థితిని గుర్తించిన 100స్మైల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిట్టిమల్ల మనోజ్‌కుమార్ అభయ ఫౌండేషన్ వారితో మాట్లాడి సహాయం అందేలా కృషిచేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెర్లపాలెం విద్యార్థిని ఐఐటిలో సీటు సాధించడం గర్వకారణమని ఏ ఒక్క పేద విద్యార్థిని ఫీజు చెల్లించలేక చదువు మధ్యలో ఆపకూడదని అన్నారు. చిట్టిమల్ల మహేష్, ధర్మారపు నాగయ్యలు పాల్గొన్నారు.

## చిన్ననాగారం శ్రీకృష్ణాష్టమి వేడుక

ఇనుగుర్తి,సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం గ్రామంలో యాదవసంఘం పెద్దగొల్ల బొబ్బల ముత్తయ్య,సారగొల్ల ఎలగలబోయిన లింగయ్య ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్థంబంపైకి జరజరజారుతుండగా పైగి ఎగబాకుతూ ఉట్టు కొట్టడం ఆకట్టుకుంది, ఈ ఉట్టిని కొట్టిన యువకునిగా గ్రామానికి చెందిన చిర్రబోయిన సతీష్ నిలిచారు. ఈ కార్యక్రమంలో బొబ్బల నరేష్,నాయిని కుమార్, రాజశేఖర్,నరేష్, మల్లయ్య,బక్కదట్ల చంద్రయ్య,యాదవ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుంది

పెద్దవంగర, సెప్టెంబర్07, ప్రభాతవార్త



మండలంలోని చిట్యాల గ్రామంలో యూత్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ఎండి. షాబుద్దిన్(47)అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పెద్దవంగర మండలకాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ గంజి విజయ్‌పాల్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్‌లు ఆయన పార్థివదేశానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పి ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీ ఎల్లవేళల అందుబాటులో ఉంటుందన్నారు. వారి వెంట నాయకులు రంగు మురళిగౌడ్, దాసరి శ్రీనివాస్, సైదులు, సతీష్, హరికృష్ణ, ఆవుల మహేష్, సంతోష్, తిరుమలరెడ్డి, తోటకూర శ్రీనివాస్, పాక శ్రీనివాస్, రామ్‌చరణ్, శ్రీధర్, యాకయ్య, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## బిఆర్‌ఎస్‌లో చేరికలు

తొర్రూరు రూరల్, సెప్టెంబర్07, ప్రభాతవార్త



మండలంలోని కంఠాయపాలెం గ్రామమాజీ సర్పంచ్ పల్లె సర్వయ్య, హరిపిరాల, దుబ్బతండ, మంగళిసాయితండాకు చెందిన జాటోతు భాస్కర్‌తోపాటు 20మంది, రామవరం గ్రామానికి చెందిన మరో 50మంది నాయకులు స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నేత పొనుగోటి సోమేశ్వర్‌రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరగా రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పించి కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం ఆహర్నిశలు కృషిచేయాలన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మద్ది రాజేష్

నెల్లికుదురు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మద్ది రాజేష్‌ను యూత్‌కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మద్ది రాజేష్‌ను నియామకం చేసినట్లు యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా యూత్‌కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన మద్ది రాజేష్ మాట్లాడుతూ....కాంగ్రెస్‌పార్టీలో తాను నిబద్దతతో,క్రియాశీలకంగా ఓ సామాన్య కార్యకర్తగా పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి నాకు ఈ పదవి ఇవ్వడం పట్ల పార్టీకి మరింత సేవలు చేసే భాగ్యం లబించిందని ఆనందిస్తున్నామన్నారు. పదవి రావడంతోపాటు బాద్యత కూడ పెరిగిందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పార్టీ సలహాల మేరకు కృషిచేస్తామన్నారు. రానున్న రోజుల్లో మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేయడం ఖాయమన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన జాతీయ యువనేత రాహుల్‌గాంధీ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అయ్యప్పరెడ్డికి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి, బాలాజీ నాయక్‌లతోపాటు ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

# తొర్రూరు వార్త

## జూడో యాత్ర సంఘీభావ ర్యాలీ

నెల్లికుదురు,సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీరు వరకు చేపట్టిన జూడో యాత్ర పూర్తయ్యి సంవత్సరకాలం ఐన సందర్భంగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం నుండి అంబేడ్కర్ సెంటర్ వరకు జూడో యాత్ర సంఘీభావ ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, పల్లె యాకయ్య, గుగులోతు యాకుబ్ (లక్కి), గుగులోతు వీరన్న, కిషన్, బిక్షం, అశోక్, లింగయ్య, ఆకుల నర్సయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళల హక్కులకు పోరాటం చేయాలి

తొర్రూరు,సెప్టెంబర్ 07,ప్రభాతవార్త,



ఎరుకల మహిళల హక్కుల సాద్ధకై పోరాటాలే శరణ్యమని ఎరుకల సంఘం మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అన్నారు. ఈ నెల 9న డివిజన్ కేంద్రంలో నిర్వహించే ఎరుకల మహిళా రణభేరి పోస్టర్లను గురువారం సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలైన ఎరుకల మహిళల బ్రతుకులు నేటికి మారలేదన్నారు. ప్రభుత్వ చర్యలతో పందుల పెంపకంతో ఉపాధి పొందే మహిళలు వృత్తిని కొల్పోయి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆర్థిక ంగా, సామాజికంగా వెనుకబాటు తనాన్ని అనుభవిస్తున్న మహిళలకు ప్రత్యేక పథకాలు అమలు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రాయపురం శ్రీనివాస్, మాదగాని నరేష్, తిరుపతి యేసు, సారంగం, వెంకన్న, శ్రీను, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా

నర్సింహులపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

కార్యకర్తల కష్టసుఖాల్లో ఎల్లప్పుడు పాలుపంచుకుంటామని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం మండలంలోని జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధికి చెందిన ఆజ్మీర హరిష్‌సింగ్ అనారోగ్యంతో మృతిచెందగా చెందటంతో వారి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హోలీనాయక్, ఎంపిటీసి నాయికి, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు వంశీనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కొరకే పాదయాత్ర

**- సొమ్ము కేంద్రానిది - సోకు రాష్ట్రానిది**

**- బిఆర్ఎస్ కాంగ్రెస్‌లపై హుసేన్‌నాయక్ ధ్వజం**

**గూడూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కొరకే నేడు తాను గల్లిగల్లికి తిరుగుతున్నానని, పాదయాత్ర ద్వారా ప్రజలను కలుస్తూ వారి సాదకబాధకాలను అడిగి తెలుసుకుంటున్నాని బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 'పల్లెపల్లెకు బిజెపి-ఇంటింటికి హుసేన్‌నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర' పేరుతో ఆయన చేపట్టిన పాదయాత్రలో భాగంగా నాల్గవ రోజు మండలంలోని చిన్నఎల్లాపురం గ్రామపంచాయతి పరిధి నుండి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామాలు, తండాల్లో పర్యటించి గడపగడపకు వెళ్లారు. ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాబోతున్నదని, నియోజకవర్గంలో ఏ గ్రామంలో ఏ కష్టాన్ని ప్రజలు అనుభవిస్తున్నారో స్వయంగా చూసి గుర్తించే లక్ష్యంతోనే తాను వంద రోజుల పాటు పాదయాత్ర నిర్వహించేందుకు నిశ్చయించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే తన దృష్టికి వచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరించి చూపిస్తానన్నారు. రెండు పర్యాయాలు రాష్ట్రంలో అధికారం చెలాయించిన బిఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. పథకాల అమలులో అవినీతి రాజ్యమేలుతున్నదని, పైసలిస్తే తప్ప పనులు కాని పరిస్థితి ఉందని ఆరోపించారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం నిధులిస్తే వాటితో పనులు చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం తామే చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నదన్నారు. గ్రామాల్లో జరిగే ప్రతి పనిలో కేంద్రం సొమ్ము ఉందన్నారు. స్థానికేతర రులకు పట్టం కట్టడం వల్ల మహబూబాబాద్ నియోజకవర్గం వెనకబడ పోతున్నదన్నారు. స్థానికుడిగా ఈసారి తనకు అవకాశం ఇస్తే ప్రజల మధ్యనే ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గెలిచినా ఓడినా



తాను ఉండేది ఇక్కడేనని స్థానికేతరులకు ఓట్లేస్తే వారు ఓడిన మరుక్షణం పట్టణాలకు మకాం మారుస్తారని, ప్రజలు గమనించాలని అన్నారు. డబ్బులకు ఓట్లు అమ్ముకోకుండా అభివృద్ధి గురించి ఆలోచించాలన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ పాదయాత్రలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు, మండల అధ్యక్షుడు వాంకడోతు మోతీలాల్‌తో పాటు మెరెడ్డి సురేందర్, చెల్పూరు వెంకన్న, ఆర్.కొమురయ్య, రాంబాబు, వెంకటేశ్వర్లు, మల్లయ్యగౌడ్, శ్రీశైలం, కిరణ్, నాగరాజు, సిహెచ్ రాజు, శేఖర్‌రెడ్డి, మంజ్యా, శ్రీనివాస్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రధాతలకు పాలాభిషేకం

**కొత్తగూడ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

ములుగు నియోజకవర్గంలోని పలు మండలాల్లోని వివిధ గ్రామాల బీటీరోడ్ల అభివృద్ధి కొరకు సుమారు రూ. 56 కోట్ల నిధులను మంజూరు చేసిన సిఎం కెసిఆర్, అందుకు కృషి చేసిన మంత్రి సత్యవతిరాథోడ్, జెడ్పీచైర్మన్ బడే నాగజ్యోతిల చిత్రపటాలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. కొత్తగూడలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కొమ్ముబోయిన వేణు మాటాడుతూ ములుగు నియోజకవర్గ ప్రజా ప్రతినిధిగా గెలిచి ఈ ప్రాంత ప్రజల మౌళిక వసతులు, రోడ్ల



అభివృద్ధి ఏనాడు పట్టించుకున్నది లేదన్నారు. కాని ప్రభుత్వం నుంచి ఈ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రులను ఒప్పించి పనులు తెప్పించిన ఘనత జెడ్పీచైర్మన్ బడే నాగజ్యోతిదేనన్నారు. కొందరు అభివృద్ధి చేయని ప్రజా ప్రతినిధుల అనుచరులు పనికి మాలిన పోస్టులు పెట్టి మా పోరాటాల వల్లే తెచ్చామని జబ్బలు ఎగురేస్తూ సోషల్ మీడియాలో పబ్బంగడుపుతారని, నిజా నిజాలేంటో ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని అఖండ మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొగుళ్ళపల్లి సర్పంచ్ అజ్మీరా మంగమ్మ రవి, మాజీ సర్పంచ్ బానోతు వీరన్న, మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి, రామన్నగూడెం సర్పంచ్ బానోతు సుగుణకిషన్‌నాయక్, మాసంపల్లి ఉప సర్పంచ్ సురేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సల్పూరి సారంగపాణి, ప్రధాన కార్యదర్శి సిరిగిరి సురేష్, దారం సమ్మయ్య, బానోతు రమేష్ నాయక్, వసువుల గట్టయ్య, ఆవుల రమేష్, వేయిగండ్ల జితేందర్, సునారి మోహన్‌రావు, మేడారం ట్రస్ట్‌బోర్డు డైరెక్టర్ నక్క సాంబయ్య, ఎండి ఇమ్రాన్, నాగబెల్లి రాకేష్, ఆవుల సతీష్, ఎండి యాకూబ్, గుగులోతు స్వామి, వస్తం ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుక



**గూడూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

గూడూరు ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కే ంద్రంలో గురువారం కృష్ణాష్టమి వేడుక నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన లబ్ధిదారులైన చిన్న పిల్లలకు శ్రీకృష్ణుడు, గోపిక వేశధారణ చేసి వారితో నృత్యాలు చేయి ంచారు. తమ పిల్లలను కృష్ణుడి వేశధారణలో చూసి తల్లిదండ్రులు మురిసి పోయారు. ఉత్స వాలు, పండుగల రోజుల్లో అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లల మానసికోల్లాసానికి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు అంగ న్వాడీ టీచర్ రమాదేవి తెలిపారు. పిల్లల తల్లిదం డ్రులు, పాల్గొన్నారు.

## రోడ్డు మంజూరి పట్ల హర్షం

**గూడూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని మర్రిమిట్ట గ్రామం వద్ద ఎన్‌హెచ్ నుండి ఈ పంచాయతి శివారులోని బందాలగడ్డతండా వరకు బిటి రోడ్డు మంజూరి చేయడం పట్ల మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, మర్రిమిట్ట ఉపసర్పంచ్ వల్లెపు నాగరాజు హర్షం వ్యక్తం చేసారు. గతంలో తమ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని, ఐటిడిఎ నిధులు రూ.1.20 కోట్ల తో రోడ్డు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్న కేసీఆర్



**కేసముద్రం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

గ్రామాలు, తండాల అభివృద్ధికి సిఎం కెసిఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని, అభివృద్ధి పనులు కేటాయిస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారని జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావులు అన్నారు. కేసముద్రం మండలంలోని వివిధ తండాలకు ఐటిడిఎ నిధులు రూ.33 కోట్లతో బిటిరోడ్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కేసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గత పాలకులు గిరిజనుల అభివృద్ధిని విస్మరించారని, కెసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం తండాలను గ్రామపంచాయతీలుగా చేసి చూపించారన్నారు. రోడ్ల మంజూరికి కృషి చేసిన మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. పని చేసే ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు నజీర్‌అహ్మద్‌తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## లక్ష్మయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



**కొత్తగూడ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

పీడిత ప్రజలకోసం నిస్వార్ధంగా పని చేసిన నిఖార్సయిన నాయకుడు సిద్దబోయిన లక్ష్మయ్య అని వేలుబెల్లి ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణ వెంకటేష్ అన్నారు. మండలంలో వేలుబెల్లి గ్రామపంచాయితీలో నివాసం ఉంటున్న పిఏసీఎస్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ సిద్దబోయిన లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందగా పేదరికంలో ఉన్నవారి కుటుంబానికి వేలుబెల్లి గ్రామకమిటీ ద్వారా ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణివెంకటేష్ ఆధ్వర్యంలో రూ.16 వేలు ఆర్థిక సహాయాన్ని లక్ష్మయ్య కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొనకటి సంపత్ మాట్లాడుతూ తాడిత, పీడిత ప్రజలకోసం విప్లవ మార్గాలను ఎంచుకొని తన బాల్యవయసునుండి నిస్వార్ధంగా, నిజాయితీగా, నిరాడంబరంగా పనిచేసి ప్రజల మన్ననలను తనదైన శైలిలో పొందినేటి నవ తరానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేలుబెల్లి బిఆర్ఎస్ నాయకులు బట్టు సారయ్య, గంజ్లోజు భాస్కర్, ఐత శ్రీరాములు, మెట్టుపల్లి ఈశ్వరయ్య, కొక్కు రాంనారాయణ, సింగరబోయిన కుమారస్వామి, దొంగల అశోక్, బట్టు పెద్ద రమేష్, వేల్పుల సుధాకర్, గాదె రవి, తాజునోతురెడ్డి, మురహరి రవికుమార్, చవ్వ కుమారస్వామి, కడుదురి అనిల్, దొంకదూడి నాగరాజు, కొండ చంద్రు, దొంగల రాజు, గాదె సాంబయ్య, ఐత మల్లయ్య, బాబు, రాధిక, సమ్మయ్య పాల్గొన్నారు.

## రూ.18.57 కోట్లతో బీటీ రోడ్లు

**ఎమ్మెల్యే శంకర్‌నాయక్**

**గూడూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గిరిజన తండాలకు రహదారుల అభివృద్దిలో భాగంగా ఐటిడిఎ ద్వారా బిటి రోడ్లు మంజూరైనట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ వెల్లడించారు. మండలంలో రూ.18.57 కోట్ల అంచనా వ్యయంతో 21 బిటి రోడ్లు ఐటిడిఎ ద్వారా మంజూరయ్యాయని, త్వరలో అగ్రిమెంట్లు పూర్తి చేసి నిర్మాణాలు ప్రారంభించేందుకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గూడూరులో నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఈ వివరాలు వెల్లడించారు. మండలంలోని దామరవంచ-గోవిందాపురం గ్రామాల మధ్య, గోవిందాపురం నుండి పాతసామ్యాతండా, రాళ్లవాగు చక్కతండా, ఊట్ల రోడ్డు నుండి రంగయ్యకుంటతండా, సీతానాగారం నుండి ఆకులబండతండా, అప్పరాజుపల్లి నుండి ఆక్యాతండా, మర్రిమిట్ట ఎన్‌హెచ్‌రోడ్డు నుండి బందాలగడ్డతండా, రాములుతండా నుండి చిర్రకుంటతండా, భూపతిపేట నుండి కారంపొడితండా, గాజులగట్టు నుండి హరిచంద్రుతండాలతో పాటు గుండెంగ, తేజావత్‌రాంసింగ్‌తండా గ్రామపంచాయతీల పరిధిల్లోని మరో పదకొండు తండాలకు బిటిరోడ్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ రోడ్ల నిర్మాణాలకు కనిష్ఠంగా రూ.24 లక్షల నుండి రూ.2.40 కోట్ల వరకు నిధులు మంజూరయ్యాయన్నారు. సంబంధిత మంజూరు ఉత్తర్వుల ప్రతులను స్థానిక ప్రజాప్రతినిధులకు అందజేసారు. అదేవిధంగా ఈనెల 9న గృహలక్ష్మి పథకాన్ని అధికారికంగా ప్రారంభిస్తున్న క్రమంలో ఇళ్లు మంజూరైన లబ్దిదారులు వెంటనే నిర్మాణాలు ప్రారంభించుకోవాలన్నారు. దళితబంధు, గొ ర్రెల పంపిణీ అమలు ప్రక్రియ కూడా రెండు రోజుల్లో ప్రారంభమవుతుందన్నారు. ఐటిడిఎ రోడ్ల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు.

# జిల్లాలో విచ్చలవిడిగా నల్లబెల్లం దందా

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

జిల్లాలో గత కొన్ని రోజుల నుండి విచ్చలవిడిగా నల్లబెల్లం దాందా సాగుతుంది. ఇతర రాష్ట్రాల నుండి నిత్యం మహబూబాబాద్ జిల్లాకు వందల క్వింటాళ్ల నల్లబెల్లం చేరుతుంది. ఇతర రాష్ట్రాల నుండి వచ్చి జిల్లాలో మామిడితోటలల్లో యదెచ్చగా కొడిపందాలు, పేకాట ఆడుతున్నారని, లక్షలల్లో డబ్బు చేతులు మారుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లాలో అధికార పార్టీకి చెందిన కొందరు ఈ దందాలు నడిపిస్తున్నారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇటీవల జిల్లాలో రెండు డిసియంలలో నల్లబెల్లం, పటిక పోలీసులు పట్టుకున్న విషయం విదితమే. అయినా మరల యదెచ్చగా తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. వీటన్నింటికి జిల్లా నిఘా వ్యవస్థ లోపమే అంటూ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుంటే రేషన్ డీలర్ల వద్ద నుండి మధ్య దళారులు కొందరు వాటిని ఇతర రాష్ట్రాలకు చేరవేసి సోమ్ము చేసుకుంటున్నారు. కాగా జిల్లాలో గుడుంబా తయారి కూడా విపరీతంగా పెరిగిపోయింది. గ్రామాల్లో నాటుసారా కాచి దాన్ని బాటిళ్లలో నింపుకొని పట్టణాలకు తరలిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన నల్లబెల్లాన్ని జిల్లా నుండి వివిధ మండలాలకు ఆటోలు, ద్విచక్ర వాహనాల ద్వారా సరఫరా చేస్తున్నారని ఇంతా జరుగుతుంటే అధికారులు నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. స్థానిక అధికారులకు, బెల్లం అక్రమ వ్యాపారులకు సత్సంబంధాలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఇతర జిల్లాల నుండి గంజాయిని జిల్లాకు తీసుకొచ్చి పట్టణంలోని పలు పాన్‌షాప్‌లల్లో, హోటళ్లలో ఉంచి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే సిగరేట్‌లో ఉన్న పొడిని తీసి గంజాయి నింపుకొని గంజాయికి యువత అలవాటు పడి బంగారు లాంటి భవిష్యత్తును సర్వనాశనం చేసుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాకు కొత్తగా వచ్చిన పోలీస్ బాస్ అక్రమవ్యాపారాలపై ఉక్కుపాదం మోపుతారో లేదో అని వేచిచూడాల్సిందే.

## ఇతర రాష్ట్రాల నుండి జిల్లాకు దిగుమతి

## జిల్లాలో జోరుగా కొడిపందాలు, పేకాట

## నిఘా వ్యవస్థలోపమే అంటున్న ప్రజలు..!





# ప్రజల క్షేమం .. ప్రభుత్వ ధ్యేయం

**పసరా నుండి నార్లాపురం మధ్యగల కాల్వవాగు బాగుచేయండి**

**వరద బాధితులకు సహాయంగా అధికారుల చేయూత**

**అంతర్గత రోడ్లకు మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన**

**జలగలంఛ, పడిగాపురం కాజ్వేలపై హై లెవెల్ వంతెన**

**మేడారంలో సమస్యలను తెలిపిన పూజారులు, రైతులు**

**ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**మేడారం, ప్రభాతవార్త :**

గత వారం రోజులుగా కుండపోతగా వర్షం కురుస్తుంది. తాడ్వాయి – పసరా, మేడారం, కొండాయి ఏరియాలలో వాగులు, వంకలు, తోగులు వరద ప్రవాహంతో పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా అధికారులను అప్రమత్తం చేసి ఆయా ఏరియాలకు పంపించారు. ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, తాడ్వాయి మండల స్పెషల్ ఆఫీసర్ అలెం అప్పయ్య, తాడ్వాయి ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, తహసిల్దార్ తోట రవీందర్ వరద ప్రాంతాలలో బుధవారం పర్యటించారు. మొదటగా పసరా నుండి నార్లాపురం మధ్య గల వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలించారు. ఆ తరువాత పసరా నుండి నార్లాపురం మధ్యలోని కానుగవాగును తొందరగా బాగు చేయాలని, వాహన రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పడిగాపురం, రెడ్డిగూడెం, నార్లాపురం, చింతల నుండి ఎలుబాక మధ్యగల జంపన్నవాగుపై కాజ్వే వరద ప్రవాహంతో పొంగి ప్రవహిస్తుంది. ఆ విషయాన్ని చూసి వరద ప్రవాహం తగ్గిన తరువాత కాజ్వేను తొలగించి హై లెవెల్ వంతెన నిర్మించాలని జాతర సమీపిస్తున్నందున భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని అన్నారు. సంబంధిత శాఖ అధికారులు హై లెవెల్ వంతెన నిర్మాణానికి గాను తొందరగా ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. అనంతరం జంపన్నవాగు బ్రిడ్జివద్దకు వచ్చారు. కొట్టుకుపోయిన రోడ్లను పరిశీలించారు. 15 రోజులలో సంబంధిత శాఖ అధికారులు అంతర్గత రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని తెలిపారు. అంతేకాకుండా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలగలంఛ వాగు పొంగి ప్రవహించడంతో మట్టి కొట్టుకుపోయిందని, అక్కడ కూడా మరమ్మత్తు పనులు చేయించాలన్నారు. వరద ప్రవాహం తరువాత మేడారంలో జరిగిన నష్టంపై పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, రెడ్డిగూడెం,మేడారం గ్రామాల రైతులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పలు దఫాలుగా ఈ విషయాన్ని నివేదిక రూపంలో ఆర్డీవో కార్యాలయంలో అందజేసినట్లు తహసిల్దార్, ఎంపీడీవో, మండల స్పెషల్ అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వెంటనే పనులు పూర్తి అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని అన్ని శాఖల అధికారులు ప్రజల యోగక్షేమాలను చూడడం తమ బాధ్యతగా పెట్టుకోవాలన్నారు.





# బీజేపీ ప్రభుత్వాన్నికి ప్రజలే బుద్ధి చెప్పాలి

**–సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

నిత్యవసర సరుకుల ధరలు ఆకాశంలో, ఉద్యోగం లేక నిరుద్యోగులు, ఎదురుచూపులు ఉపాధి పథకానికి కేటాయింపు కుదించడంతో కూలీల బ్రతుకులు ఆగమాగం, మహిళల బ్రతుకులు ఛిద్రం, కులమత ఘర్షణలు తాండవిస్తుంది అని, బీజేపీ ప్రభుత్వాన్నికి ప్రజలే బుద్ధి చెప్పాలని, దేశంలో బీజేపీ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైపోయిందని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పసర చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకులు తక్షణమే తగ్గించాలని, ప్రజల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, అంబాల పోశాలు, సంజీవ, బుజ్జి బాబు, యానాల ధర్మారెడ్డి, పల్లపురాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం చేసుకోవాలి..

**రాజీమార్గమే రాజా మార్గం...**

**ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జీ ఎన్.రామచంద్ర రావు**

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**



సెప్టెంబర్ 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జీ ఎన్.రామచంద్ర రావు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జీ పి.నారాయణ బాబే ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జీ ఎన్.రామచంద్రా రావు జిల్లా పోలీసు అధికారులతో గురువారం వీడియో క్పారెన్స్ ద్వారా మాట్లాడి వివిధ సూచనలు చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు ఆదేశాల మేరకు గ్రామ గ్రామాలన న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని జడ్జీ తెలిపారు. శనివారం జరుగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం చేయాలని అందుకోసం పోలీసు అధికారులు తమవంతుగా కృషి చేయాలని అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో ఫ్రీ లిటిగేషన్స్, ఎలెక్ట్రిసిటీ, మోటర్, ఆక్సిడెంట్ కేసులు, ఇన్సూరెన్స్, కంపౌండింగ్ క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, మెయింటనెన్స్ కేసులు, ఫ్యామిలీ డిస్ప్యూట్, బ్యాంకు లోన్ తగాదాలు, రాజి పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ఎక్సైజ్ కంపౌండబుల్ కేసులు పరిష్కరించబడతాయని తెలిపారు. కావున ప్రజలు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఆర్టీసీ కార్పొరేషన్, చిట్‌ఫండ్ కంపెనీల వారు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ డిసాస్టర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన కేసులు ప్రతిరోజు పరిష్కరించబడతాయన్నారు. కావున కక్షిదారులు రాజీమార్గాన్ని ఎంచుకోవాలని, కాలాన్ని వృథా చేసుకోకుండా సమస్యల్ని పరిష్కరించుకోవాలని జడ్జీ తెలిపారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసులు అంతిమ తీర్పులుగా ఉంటాయన్నారు. ఇలాంటి వాటికి అప్పిల్ కూడా ఉండదన్నారు. ఇంతకుముందు కోర్టు ఫీజు చెల్లించిన యెడల తిరిగి ఫీజులు పొందే అవకాశం ఉంటుందని జడ్జీ తెలిపారు. ఈయొక్క వర్చువల్ వీడియో క్పారెన్స్‌లో భూపాలపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, భూపాలపల్లి సిఐలు, ఎస్‌ఐలు, కోర్టు సూపరిండెంట్ సదానందం, న్యాయసేవాధికార సంస్థ సూపరిండెంట్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టం చెక్కుల పై కలెక్టర్ విచారణ చేయించాలి

**పరిహారం అందని రైతులకు న్యాయం చేయాలి**

**జాతీయ రహదారిపై రైతుల రాస్తారోకో**

**ఖానాపురం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

వడగళ్ల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని,తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ధర్మరావు పేట కీర్యతండాలకు చెందిన రైతులు రాస్తారోకోకు గురువారం దిగారు.ఖానాపురం మండలంలోని బుధరావుపేట,ఖానాపురం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై దిగ్బందించారు.అర్హులైన రైతులకు పంట నష్టపరిహారం అందలేదని,అర్హత లేని రైతులకు పరిహారం చెక్కులను మంజూరు అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి సర్వేలు నిర్వహించి వివరాలు తీసుకున్నప్పటికీ తమకు పరిహారం రావడంలో నిర్లక్ష్యం చేసిన వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకోలు చేపట్టడంతో భారిగా వాహనాలు నిలిచిపోయాయి.విషయం తెలుసుకున్న ఎస్సై మాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులను విరమింప జేసే ప్రయత్నం చేయగా రైతులు వినలేదు వాహనదారులు ఇబ్బందులు పడుతుండడంతో ధర్నా చేస్తున్న రైతులను రోడ్ల పై నుండి లాకెళ్లారు.ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు,రైతులు పాల్గొన్నారు.

